చందా వివరములు
ఆంధ్ర దిన పత్రిక
(ఆదివారపు సంచికతో సహా)

	రు.	అ.	పై.
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు నెలల చందా ...	6	12	0
నెల చందా	2	4	0

విడి ప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

ఆంధ్ర పత్రిక
సచిత్ర వారపత్రిక
చందా వివరములు

		రు.
సంవత్సర చందా	—	రు. 12-0-0
అర్ధ సంవత్సర చందా	—	రు. 6-8-0
విడి ప్రతి	—	రు. 0-4-0

మేనేజరు,
ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

300522

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 48 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 19-5-1956 Reg. No. M. 1118. 6 పేజీలు 1 అణా

కాజీపేట రైలు స్టేషన్‌లో సమ్మెదార్ల విధ్వంసక చర్యలు

దీర్ఘకాల ఆర్థిక సహాయ చర్యలపట్ల అమెరికన్ కాంగ్రెసుసంఘ వైముఖ్యం

ఆల్జీరియాకు శ్రీలంక మద్దతు

సమితిలో ప్రతినిధులకు ఉత్తరువు

కొలంబో, మే 17: సమితిలో ఆల్జీరియా సమస్యను చర్చించటానికి జరిగే [illegible] ప్రతిపాదనపైన అక్కడి ప్రతినిధులకు అవసరమైతే శ్రీలంక ప్రధాన మంత్రి శ్రీ ఎస్. డబ్ల్యు. ఆర్. డి. బండారునాయకే ఉత్తరువు చేశారు.

ఆల్జీరియా సమస్యపై ప్రభుత్వ విధానాన్ని మరొక్కసారి శ్రీ బండారునాయకే ప్రకటిస్తూ, ఆల్జీరియా యుద్ధవిరమణ జరగాలనీ, శాంతియుత పరిష్కారం కనుక్కోవాలనీ అన్నారు.

సింహళ భారతీయుల సమస్య

భారతప్రధాని శ్రీ నెహ్రూతో, [illegible] భారతీయ సమస్యపై ప్రాథమిక చర్చలు జరపగోరుతున్నామని [illegible] ప్రధానమంత్రి శ్రీ బండారునాయకే అక్కడి భారత హైకమిషనరుతో అన్నారు. ఈ ఆలోచనను [illegible] లోతుగా పరిశీలిస్తామని [illegible] తెలియజేశారు.

రబ్బర్ చీనాలనుంచి ఆహ్వానం

కొలంబో రబ్బర్, తేయాకు బోర్డులు రబ్బరు చీనాయేతర దేశాలనుంచి రబ్బరు ఆహ్వానించాయి. అంటే ప్రస్తుతం చేతినిండా పని ఉన్నదనీ, పీ దేశంతోనూ పోటీపడనవసరం లేదని దీని అర్థం.

అడిగిన మొత్తంలో సగం కోత: దానాలు కూడవని పరతు

వాషింగ్‌టన్, మే 17: పదేళ్ళపాటు సీటో 10 కోట్ల డాలర్ల చొప్పున విదేశాల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు సహాయం చెయ్యడానికి అనుమతి ఇవ్వవలసిందిగా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ చేసిన ప్రతిపాదనను అమెరికన్ కాంగ్రెస్ దిగువసభ విదేశ వ్యవహార సంఘం నిరాకరించింది.

పశ్చిమాసియా, తూర్పు, దక్షిణ ఆసియాలలో కొన్ని దేశాలకు 1957 లో ప్రత్యేక ఆర్థిక సహాయంకోసం అడిగిన 20 కోట్ల డాలర్లను సగానికి కోత కోసింది. పైగా అనుమతించిన పదికోట్ల డాలర్లనూ ఉచితంగా ఇవ్వడానికి వీల్లేదనీ, ఋణరూపంలోనో, నేద్యఫలం రూపంలోనో మాత్రమే ఇవ్వాలనీ షరతు పెట్టింది.

అభ్యర్థనలకు, అయుధ, ఆర్థిక సహాయాలు ఇవ్వడంలో, యుద్ధావసర వస్తు సామగ్రి అంటూ అమెరికాకేయాలు చేసిన నిషిద్ధ వస్తువులను కమ్యూనిస్టు దేశాలకు ఎగుమతిచేసే దేశాలకు పథకం అందజేయడమని ఇటీవల చట్టంలో విధించిన నియమాన్ని మరింత కఠినంగా అమలు జరపాలని ఈ సంఘం తీర్మానం చేసింది.

ఈ పథకాలలో విదేశాల లోటాల ఆధారంతో అమెరికన్ కొనుగోళ్లలోని కొన్ని వస్తువులను బ్రిటన్ కొన్ని కమ్యూనిస్టు దేశాలకు ఎగుమతి చేస్తోంది. బ్రిటన్ ఇప్పటికే దీనికు 60 ట్రాక్టర్లు అమ్మారు. ఇంకా కొనడానికి దీనికి వీలేరం ఖాయం చేసింది కూడా. ట్రాక్టర్లు అమెరికా నిషిద్ధవస్తువులలో ఉన్నాయి.

ఇంతేకాదు అసలుల్లోఉన్న కారణం ప్రకారం ఈ నిషిద్ధ వస్తువులలో కొన్నింటి ఎగుమతికి అమెరికా అధ్యక్షులు ప్రత్యేకానుమతి ఇవ్వవచ్చును.

ఈ నిర్ణయాలు అసలు ప్రకటించిన సంయుక్త అధ్యక్షులు శ్రీ కేస్సీ రిపర్స్ (డెమొక్రాట్) వీర్ణకాలిక ఆర్థిక సహాయం నిరాకరించాలనే నిర్ణయం సంఘంలో ఏకగ్రీవంగా జరుగలేదని తెలియచేశారు.

ఇంకా ఈ సంఘం మిత్ర దేశాలకు 800 కోట్ల డాలర్ల ఆయుధ సహాయంపై నిర్ణయం చెయ్యవలసి ఉంది.

దీర్ఘకాలిక ఆర్థిక సహాయానికి అధ్యక్షుని ప్రతిపాదనలను నిరాకరిస్తూ, ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్ల దృష్ట్యా, కమ్యూనిస్టు దేశాల చర్యల దృష్ట్యా, శాంతి సంరక్షణావసరం దృష్ట్యా, స్వతంత్ర రాజ్యాల స్వాతంత్ర్య పరిరక్షణావసరం దృష్ట్యా, విదేశాలకు ఆర్థిక సహాయం ఇంకా అవసరమేనని గుర్తిస్తున్నట్లు ఈ సంఘం వివరించింది. అయితే ఏయేటికాయేడు పరిస్థితులను పరిశీలించి సహాయాన్ని ఇవ్వడానికి అమోదిస్తూ ఉండాలికాని దీర్ఘకాలపు కార్యక్రమాలకు ఇప్పుడే అనుమతి ఇవ్వడం ఇష్టం లేదని స్పష్టపరిచింది.

అమెరికా అధ్యక్షుడు ప్రతిపాదించిన ప్రత్యేక ఆర్థిక సహాయంలో పశ్చిమాసియాకు 10 కోట్ల డాలర్లు, ఇతర ఆసియా దేశాలకు 10 కోట్ల డాలర్లు విడివిడిగా అడిగారు. కాని తిరుగుబడ్డ (ప్రతినిధుల సభ) విదేశ వ్యవహారాల సంఘం రెండింటినీ ఒకే నిధిగా కార్యక్రమం నిర్వహించాలంటూ మొత్తాన్ని 20 కోట్ల డాలర్ల నించి 10 కోట్లకి తగ్గించింది. పైగా ఇతర ఖండాలలోని దేశాలకు కూడా ఆర్థిక సహాయంకోసం కేటాయిస్తున్న 14 కోట్ల 80 లక్షల డాలర్లతోనే ఈ నిధిని కూడా కలిపి నిర్వహించాలన్నారు.

ఇదంతా ఋణ రూపేణా కాని నేద్య సామగ్రి రూపేణా కాని ఇవ్వాలేకాని ఉచితంగా ఇవ్వరాదని షరతు విధించింది. (ఉచితంగా ఇవ్వడానికి కూడా ప్రభుత్వం అనుమతి కోరింది.)

ఫ్రెంచి రష్యన్ చర్చలు

మాస్కో, మే 17: ఫ్రెంచి ప్రధాని శ్రీ గై మోలే, విదేశాంగ మంత్రి శ్రీ క్రిస్టియన్ పినో ఇవాళకూడా ఉదయం సమావేశాలు, అయిదు గంటలు పైగా నిరాయుధీకరణ, జర్మనీ సమస్యలపై చర్చలు జరిపారు.

చర్చలకు ముందు ఫ్రెంచి బాయకులు ఉదయం సోవియట్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వొరోషిలోవ్‌ను దర్శించారు.

ప్రధాని సమావేశపరులు లండనులో బ్రిటిషు కన్సర్వేటివ్ చర్చల బోలిక నే ఉన్నాయి కాని పరిణామాలలో రేడా ఉందని ఫ్రెంచి వర్గాలలో ఒకరు అన్నారు.

కీలకాంశాలు జరిపిన జనీవా చర్చలే కనుక, ఇంకా కొనసాగుతోందని భావించవచ్చన్నారు.

కర్నూలు, మే 18: ప్రస్తుతం విశాఖలో మకాం చేస్తున్న కర్నూలు శ్రీ త్రివేది [illegible] పాటుఅరకులోయలోని [illegible] మకాం చేస్తారు. ఆ మధ్యనాడు ఆయన 24 వ తారీఖు విశాఖపట్టణానికివస్తారు.

కాల్పులకు దిగిన పోలీసులపై చర్య: బాష్పవాయుప్రయోగం: 51 అరెస్టులు

లాలాగూడాలో 'సి' వర్గం ఫైర్‌మెన్ సమ్మె ప్రారంభం

హైదరాబాదు, మే 18: కాజీపేట రైలుస్టేషన్‌లో మూతువందల సమ్మెదారులు నిన్న విధ్వంసక చర్యలు సాగించడంవలన, గాలిలోనికి కాల్పులు జరిపిన నలుగురు హైదరాబాదు ప్రత్యేక పోలీసులను ప్రభుత్వం తాత్కాలికంగా ఉద్యోగాలనుంచి తొలగించిందనీ, వీరిపై విచారణ జరుపుతారని ఆంతరంగికశాఖ మంత్రి శ్రీ బింయూ చెప్పారు. 51 మంది సమ్మెదారులను అరెస్టు చేశారనీ కూడా శ్రీ బింయూ తెలియచేశారు.

కాజీపేట కేంద్రంలో సమ్మెచేస్తున్న ఫైర్‌మెన్‌లో లోకోషెడ్‌లోను, ఇతరచోట్ల పనిచేసే 400 మంది పనివారలు కలిసారు. వీరితో లాలాగూడా స్టేషనులోని 'సి' తరగతి ఫైర్‌మెన్, విద్యుత్ పనివారు కూడా చేరడంతో సమ్మెలో నవక్రొత్త ఘట్టం ప్రారంభమైంది.

కాజీపేట స్టేషనులో పోలీసులు కాల్పులు జరపారని స్థానిక పత్రికలు ప్రకటించిన వార్తను కాస్త ప్రభుత్వం ఖండించింది. రైల్వే సమ్మెదారులపై పోలీసులు కాల్పులు జరపలేదనీ, ఎవ్వరికీ ఎలాటి ప్రమాదమూ కలగలేదనీ ప్రభుత్వ ప్రకటన తెలుపుతోంది.

శ్రీ బింయూ ఇలా తెలియచేశారు: "నిన్న మధ్యాహ్నం సుమారు 400 మంది సమ్మెదారులు పట్టాలపై పని చేస్తున్నవారిని అడ్డుకుని వారిని రావాలని ప్రయత్నించారు. కాని ఏమీ బెదిరా వర్దిపెట్టలేదని కాజీపేట నుంచి అయిలదీశారు. తరువాత తిరిగి 3 గంటలకు సుమారు 800 మంది సమ్మెదారులు స్టేషనును వదలలేయే మరో రైలు పట్టుకోందడానికి యత్నించారు. వీరి దుండగంవల్ల రైల్వే ఆస్తికి చాలా నష్టం కలిగింది. వీరు రాళ్లు విసిరి నందు వల్ల 12 మంది ప్రత్యేక పోలీసులకు గాయాలు తగిలాయి. వీరిని చెదరగొట్టే నిమిత్తం పోలీసులు కాల్పు వాయువును ప్రయోగించారు. ఈ ఉద్రేకంలో కలుగుకు పోలీసులు గాలిలోనికి తుపాకులు పేల్చారు. తక్షణమే వీరినుంచి తుపాకులను తీసివేసి కాని శాంతియుతంగా ఉద్యోగాలనుండి తొలగించారు. వీరిపై విచారణ చేస్తారు."

శ్రీ బింయూను రైల్వేమండలాధికారి శ్రీ మహమ్మద్ రఫీ హైదరీ కలిసికొన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె చేస్తున్న ఫైర్‌మెన్‌ను వదిలిపెట్టడంలో అధికారులు పలుకుబడిని ఉపయోగించాలని వీరు శ్రీ బింయూను కోరినట్లు తెలుస్తోంది. దుండగులబర్యలను జాగ్రత్తగా కనిపెట్టాలనికూడా వీరు సూచించారు.

లాలాగూడా స్టేషనులోని 'సి' తరగతి ఫైర్‌మెన్ కూడా సమ్మెలో పాల్గొన్నారనీ, అయితే భక్తితో పని చేసేవారి సహాయంతో కొంతపని పాగించగలమనీ శ్రీ హైదరీ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

రైల్వే అధికారుల కోరికపై రాష్ట్ర ప్రభుత్వపు బస్సు రవాణాశాఖ కాజీపేట, హైదరాబాదుల మధ్య పది ప్రత్యేక బస్సులను నడిపారు.

రైల్వే బస్సులకు నష్టం కలుగకుండా తగు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

పోలీసులు జరిపిన కాల్పులు మూలంగా రైల్వే అధికారులతో తమ సంఘం ప్రతినిధులు సంప్రదింపులు జరపడానికి తాము యిష్టపడడం లేదని జాతీయ రైల్వేకార్మిక సంఘం ప్రతినిధి ఒకరు తెలియచేశారు. పోలీసులు ఎంతో తలబిరుసుతనంగా వ్యవహరించారని ఆయన అన్నాడు.

మరొక కథనంప్రకారం కాల్పుపల్లి స్టేషనును వదలడానికి సిద్ధంగా ఉన్న ఒక గుమ్పుబండి డ్రైవరును సమ్మెదారులు యివతలకు లాగుకొని వచ్చేశారు.

ఈ సమ్మెవల్ల సికింద్రాబాదులో కూడా బొగ్గుకొరత ఏర్పడవచ్చుననీ, కాజీపేటనుంచి బొగ్గు తీసుకొనవలసినదిగా ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, యిలాగా బొగ్గు వాగనులు వాడి మీదుగా వస్తాయనీ, మోటర్ గేజ్‌లో ఉపయోగం నిమిత్తం ముగ్గాడునుండి 15 బొగ్గువాగనులు పంపే ఏర్పాటు చేయవలసి ఒక రైల్వేఅధికారి అన్నారు.

'సి' తరగతి ఫైర్‌మెన్లను వేయగా తీసికోవాలనీ, 'సి' తరగతివారు మండ [illegible] తరగతి ఫైర్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తు వారికి అధికభత్యాల నీయాలనీ కాజీపేట, దోర్నకల్, కెల్లంపల్లి రాష్ట్రాలలోని 130 మంది ఫైర్‌మెన్ గత వారంనుంచి రోజులుగా సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే.

ఈ సమ్మెవల్ల దోర్నకల్, కాజీపేట స్టేషనుల రైళ్ళ నన్నింటిని సెంట్రల్ రైల్వే అధికారులు నిన్న రద్దు చేశారు. కాని బ్రాంచ్ లైన్ కొంతవరకూ నడుపుతూనే, సికింద్రాబాదు-వాడీస్టేషనుల మధ్య రైళ్లు యథాతథంగా నడవాయనీ రైల్వే అధికారులు తెలిపారు. గ్రాండ్ ట్రంక్, జనతా ఎక్స్‌ప్రెస్‌లను యింకా వారేరు మీదుగానే పోనిస్తున్నారు. సికింద్రాబాదుకు వేరుగా రావలసిన బండ్లు భుసావల్, ముగ్గాడు మీదుగా వస్తున్నాయి.

హైదరాబాదు, కాజీపేటల మధ్య నడవే 8 బండ్లలోను పదు, కాజీపేట, విజయవాడల మధ్య నడవే ఆరుబండ్లూ, కాజీపేట, విజయవాడల మధ్య ఉన్న ఆరింటిలోను రెండూ మూలుగానే నడవాయి.

సిబ్బంది గది అంతా ధ్వంసం

ఈ సమ్మెను గురించిన రైల్వే అధికారుల ప్రకటన యీ విధంగా ఉంది: కాజీపేటలోని లోకోషెడ్‌లో పని చేసేవారని పనులలోనికి రానీయకుండా చేయాలని సమ్మెదారులు సిబ్బందికదిని ముట్టడించారు. అక్కడ ఉన్న పరికరాలను, కిటికీతలుపులను, టెలిఫోనుతీగలను పాడుచేశారు. అయినా కాజీపేట నుండి ఒక రైలును నడిపించారు. తరువాతి బయలుదేరేటండి జాపుచేయాలని సమ్మెదారులు నిశ్చయించుకొన్నారు. ఆ ప్రదేశంలో ఉన్న పరంగల్లు జిల్లా పోలీసు అధికారీ, సికింద్రాబాదు మండలరైల్వే అధికారీ సమ్మెదారులను ఈ ప్రయత్నం నుండి ఆపుచేయడానికి ప్రయత్నించారు. కాని రైలు ఇంజనును పాడు చేయడానికి సమ్మెదారులు ప్రయత్నించారు. పరిస్థితి చేయి తప్పేటట్లుంది. అప్పుడు గుంపును చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగింపవలసి వచ్చింది.

బొగ్గు కొరత

ఈ సమ్మెవల్ల సింగరేణి బొగ్గుగనుల నుండి బొగ్గు ఎగుమతి ఆగిపోయింది. ఇందువల్ల యీ గనులపై ఆధారపడ్డ పరిశ్రమలలో బొగ్గుకొరత ఏర్పడుతుందని భయపడుతున్నారు.

కొత్తగూడెంపద్దు యీ దినం 500 వాగన్ బొగ్గు నిలవ ఉండిపోయింది.

ఈ ఉదయం యిక్కడకు చేరిన రైళ్ళెబండ్లులో నిల్వ ఉండిపోయిన తిపాలాలతోను, ప్రయాణీకులతోను ఉన్నందువల్ల యీ బళ్ళలో పరకుల రవాణాకు వీలులేకపోయింది.

కాజీపేట స్టేషనులో లోకోషెడ్‌లో పని చేసేవారూ రైళ్లను నడపేవారూ జరిపిన సమావేశంలో రైల్వే మండల అధికారి ఒక ప్రకటన చేసినట్లు రైల్వే అధికారులు విడుదల చేసిన ప్రకటన తెలుపుతోంది. తమ కష్టాలను తెలియచేస్తూ కార్మికులు ఒక విజ్ఞప్తిని అందజేశారు. తమకు సంబంధించిందే తరగతి పోరాటం పరికరాలకు సంబంధించిన కొన్ని విషయాలు అవి. వాటి విషయమై ఏమీ చేయలేదనీ ఆయన కార్మికులకు తెలిపారు.

ఈ సమ్మెదారులలో కాయకష్టాలు జరిపే నిమిత్తం బొంబాయి నుండి రైల్వే ప్రధాన రవాణా అధికారి దోర్నకల్‌కు యీ రోజు వచ్చారు.

అఖిలభారత ఉర్దూ సమ్మేళన

శ్రీ నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, మే 18: భారతదేశ చరిత్రలో ప్రముఖపాత్ర వహించడానికి వీలుగా ఉర్దూభాష పెంపొందాలని నేను హైదరాబాదులో జరుగుతున్న అఖిలభారత ఉర్దూ సమ్మేళనకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సందేశం పంపారు.

మన రాజ్యాంగంలో పేర్కొన్న జాతీయభాషలలో ఉర్దూ ఒకటనీ, ప్రతివాడ దీని అభివృద్ధికి పోత్సాహం యాయలనీ, ఈ భాషకు భారతదేశమే పుట్టిల్లు అనీ ఆ సందేశంలో పేర్కొన్నారు.

పదురదృష్టవశాత్తు హిందీ భాషకు ఉర్దూ వ్యతిరేకి అని కొందరన్నారు. ఈ రెండు భాషలమధ్యా వైరుధ్యం పెరిగిపోయింది. భారతదేశంలో హిందీకి గల స్థానాన్ని ఎవరూ కాదనలేరు కాని మనం మన జాతీయభాషలను అభివృద్ధి చేసికోవాలి. ఇందులో ఉర్దూ ఒకటి.

విరుద్ధభావాలను పెంపొందించి ఒక భాషను అభివృద్ధి చేయడం తగదు. కాలానికి తగ్గట్లు మానవునికి భావాలను పెల్లడించడానికి వీలుగా భాష ఉపయోగపడాలి. ఈ విధానంలో ఉర్దూ అభివృద్ధి పొంది, భారత చరిత్రలో ప్రముఖస్థానాన్ని పొందాలి" అని శ్రీ నెహ్రూ వివరించారు.

ఆసియా ఆఫ్రికాల్లో చైతన్యాన్ని గుర్తించాలి

డాలర్లు ఉపకరించవని అమెరికాకు శ్రీ సోకర్నో హితవు

వాషింగ్టన్, మే 17: ఆసియా, ఆఫ్రికాలలో ప్రజల కార్యోత్సాహానికి జాతీయచైతన్యమే ఆధారమని గుర్తించాలనీ, అది అర్థం చేసుకోనంతవరకూ ఇతర దేశాల బల సుస్థిరతలకోసం అమెరికా ఎన్నికోట్ల డాలర్లు ధారపోసినా విపరీత ఫలితాలు మాత్రమే సంభవించగలవనీ ఇండోనేషియా అధ్యక్షుడు డా॥ సోకర్నో అమెరికన్ కాంగ్రెసు సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఆసియా ఆఫ్రికాలలో జాతీయ చైతన్యాన్ని అర్థంచేసుకుంటే చాలు, ద్వితీయ ప్రపంచ యుద్ధానంతర చరిత్రకు కీలకం బోధపడిపోతుంది. "అది అర్థంచేసుకొని పక్షంలో మీరు ఎంత ఆలోచించండి, ఎంత డాలర్లు ప్రయోగించండి, బలపాకలూ మీద్రవ్యాన్ని ఎంతైనా ధారపోయండి తగ్గ అన్నిటికీ వ్యర్థం, అశాంతిగాలేకపు ఇతర ఫలితాలు లభించవు" అని శ్రీ సోకర్నో చెప్పారు.

శ్రీ సోకర్నో అమెరికా ప్రభుత్వం ఆహ్వానంపై 18 రోజులు అమెరికా పర్యటనకు నిన్న వచ్చారు.

కాంగ్రెసులో ప్రసంగిస్తూ, ప్రస్తుతం హోలండ్ ఆధీనంలో ఉన్న పశ్చిమ న్యూగినీపై ఇండోనేషియా హక్కును వివరించారు.

ప్రసంగాంతంలో శ్రీ సుకర్నో ఇలా అన్నారు:

"1775 ఏప్రిల్ నెలలో అమెరికా స్వాతంత్ర్య యుద్ధానికి కారణమైన బక్స్‌టన్‌లోని ఫిరంగి ధ్వని ఇటీవల స్వాతంత్ర్యం సాధించుకున్న వారి హృదయాలలోనూ, ఇంకా వలస బంధాలనుండి విడివడ్డంకోసం పోరాడు ప్రజల హృదయాలలోనూ ఈనాటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంది.

"ఆసియా ఆఫ్రికా ఖండాలకు చెందిన మాకు జాతీయభావం ఇంకా నూతనమైనదీ, అభ్యుదయ కరమైనదిగానే ఉంది.

"మీ దేశాలలో చాలమందికి జాతీయభావానికి కొలమానం పట్టి యుండవచ్చును. కాని ఆసియా ఆఫ్రికాలకు చెందిన మాకు ఇంకా అది కార్యోన్ముఖానికి దోహదకారి."

యుద్ధానంతరం అమెరికా ఆయా దేశాల కిచ్చిన ఆర్థిక సహాయంతో కొన్ని దేశాలలో శక్తులకూ కలిగాయి. కొన్ని దేశాలలో అంతగా ఫలితాలు మన్నందు కనబడకపోయాయి. కాని కొన్ని దేశాలలో జాతీయోద్యమానికి అమెరికా సహాయం నిజంగా ఎటువంటి ఫలితాలనిస్తుందో నిదర్శనంగా ఉందని శ్రీ సుకర్నో అన్నారు.

ఆసియా ఆఫ్రికా దేశాల కిచ్చిన ప్రజల జాతీయోద్యమాలు, [illegible] తెలుసుకోవడం అమెరికా మంచిదే కాలకు కష్టం. వివిధదేశాలకు వివిధ విధానాలను అవలంబించడం. అవసరం అవుతుంది. ఆయా దేశాల స్థితిగతులను అరం చేసుకోకుండా, కాని బలప్రయోగాల్లో కోపమే సహాయము చేసినా, ఫలితం విపరీతంగా పరిణమిస్తుంది.

ఆయుధ సహాయంతో ఆసియా దేశాలకు బలప్రయోగాలు చేకూరవు. ఈ మాదిరి సహాయం పొందే దేశాలకు నిత్యం ఆమెరికాపై ఆధారపడే దౌర్బల్యం అబ్బుతుందే కాని, స్వయంగా ఆత్మరక్షణకు నిలబడగల బలం చేకూరదు. పాశ్చాత్య దేశాల మాదిరే ఆసియా దేశాలను కూడా ఆర్థికంగానే కాకుండా రాజకీయంగా కూడా బలపరచాలనేది లక్ష్యంగా ఉండాలి.

కాశ్మీరు శాశ్వతంగా భారతభూభాగమే

పాక్ ఆశలు విపరీతంగా ఉన్నాయని శ్రీ మీనన్ స్పష్టీకరణ

శ్రీనగర్, మే 17: కాశ్మీరు శాశ్వతంగా భారత భూభాగమేనని, కాశ్మీరును పాకిస్తాన్ కోరడం భారత భూభాగాలైన తిరువాంకూర్- కొచ్చిన్, పంజాబులను వాంఛించడం వంటి దేనని కేంద్ర మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ స్పష్టంచేశారు.

ఆయన ఇక్కడ విశేష విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ యీ విధంగా అన్నారు. "అంతర్జాతీయ శాంతివృద్ధ్యా కాశ్మీరులో పరిష్కారం నిర్ణయించి భారతదేశం అంగీకరించింది. అంతర్జాతీయ కాశ్మీరును పాకిస్తాన్ కోరడం తగదు. పూర్వం మహారాజా పాలనలో ఉన్న కాశ్మీరు యిప్పుడు భారత భూభాగమైంది. దీనిలో కొన్ని ప్రాంతాలను అన్యాయంగా పాకిస్తాన్ ఆక్రమించింది. కిక్కిన భారతదేశంతోపాటు బలిసులాం మహమ్మదీయ సామ్రాజ్యంలో కాశ్మీరు ఆర్థిక, ప్రజాస్వామ్య పద్ధతుల్లో అభివృద్ధి పొందుతోంది.

"భారతదేశం యిదివరలో పలు చక్రవర్తులు ఈ ప్రజల కష్టాలను అవగతం చేసుకోలేకపోయారు. కాని వారికి తెలు స్వాతంత్ర్యానికి కృషి చేయడానికి జాతి విముక్తి విధానంపట్ల భారతదేశం వ్యతిరేకిస్తోందని ఆయన తెలిపారు. వారు, బాగ్దాద్, ఈ తరహా అట్లాంటిక్, ఆగ్నేయాసియా రక్షణ ఒడంబడికలను భారతదేశం వ్యతిరేకిస్తోంది.

భారతదేశం నుంచి అనేక మంది విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లి చదువుకు, ఇతర దేశాలనుండి మన దేశానికి రావడమూ తేడ ఇంతో సంతోషాన్ని కల్గిస్తున్నాయని ఆయన అన్నారు.

కాశ్మీరులో ఉన్నంత కూడా [illegible] ఆర్థికాభివృద్ధిని పాకిస్తాన్‌లో [illegible] వేదనం [illegible] స్పష్టీకరించారు.

[illegible] ఇతర దేశాలకు [illegible] ప్రపంచశాంతికి [illegible] ఆసియా, ఆఫ్రికా దేశాలు, కష్టపడుతూ కొనసాగించాలని శ్రీ వి. కె. కృష్ణమీనన్ చెప్పారు.

బుడమేరు రిజర్వాయిర్ కోసం పబ్లిక్ వర్క్స్ శాఖ 'కృషి'

నిర్ణయాలు ఆదేశాలు ఏమైనా ఈ ఏడు పని ఏమాత్రమూ జరగకుండా తగు ఏర్పాటు

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

కర్నూలు, మే 18: బుడమేరు రిజర్వాయిర్ నిర్మాణానికి మంత్రివర్గం అనుకూలంగా తీర్మానించినా, ఆగస్టు మొదటి తేదీన పని ప్రారంభించమని కేంద్ర ప్రభుత్వం కోరినా కూడా ఇక ఈ సంవత్సరానికి చెప్పుకోతగ్గపని ఏమీ జరగదు. నామమాత్రంగా పని ప్రారంభించినా రిజర్వాయర్ నిర్మాణస్థలంలో బుల్‌డోజర్‌ను అటూ ఇటూ తిప్పడమే తప్ప చెప్పుకోతగ్గ పనేమీ ఈ సంవత్సరానికి జరుగక పోవచ్చని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

కొండగట్టు పిలిచినప్పుడు పట్టిక పక్కనుకాళ్ళు అడ్డం తగలకుండా ఉన్నట్టయితే మల్లింపు కాలవతోపాటు రిజర్వాయరు పనికూడా ఈ వేసవిలో కొంత జరిగిఉండేది. బుడమేరు రిజర్వాయరు నిర్మాణం విషయమై ప్రజాంతరాలు ఎక్కువైంది. ప్రజల అంతరాలను అర్థంచేసుకున్నవారు అంతవరకే పాపానికి పాపానికి దేశాలాయినా కొలమానపనే చేసే మార్గాలను అవలంబించుతున్నారు.

ఈ విషయమై చివరగ్రహమైన నిర్దేశకను ఇవ్వమని మంత్రివర్గం మొదట కోరి నప్పుడు అందుకు అవసరమైన వివరాలన్నీ తెలుసుకున్నవని నీటిపారుదల రాష్ట్రాలశాఖ ప్రత్యేక ప్రధాన ఇంజనీరు నీరు అనుకున్నారు. కాని ఆయన కాదు. ఈ పథకానికి సంబంధించిన కొన్ని వివరాలను ఇవ్వమని నీటిపారుదల పారకాల్యాలశాఖ అదనపు ప్రధాన ఇంజనీరును గత వారంలో ప్రత్యేక ప్రధాన ఇంజనీర్ కోరారని తెలుస్తున్నది.

ఈని పేడకను తయారు చేయవలసిన ప్రత్యేక ప్రధాన ఇంజనీర్ జాలుగైదు వారాలు నెలవులో వెళ్ళాడు. ఆ యన నెలవుకుంచి తిరిగివచ్చేవరకు ఆయన ఏమి చేయనున్నదీ తెలియదు.

ప్రజాందోళన దృష్ట్యానూ, పరిస్థితుల కారణంగానూ బుడమేరు రిజర్వాయరు అవసరమని మంత్రులలో ఎక్కువ మంది గ్రహించినా ఈవ్యవహారం కాలయాపనలోపడుతుంది. ఇక ఆగస్టునెలలో వర్షాకాలం ప్రారంభమవుతుంది. కనుక చెయ్యవలసి అనుకున్నా కూడా, పేడకు తప్ప-చెప్పుకోతగ్గంతవిపరీతాలు జరగవు.

ఈ పేడకను తయారు చేయడానికి ప్రత్యేక ప్రధాన ఇంజనీర్ జాలుగైదు వారాలు నెలవులో వెళ్ళాడు. ఆ యన నెలవుకుంచి తిరిగివచ్చేవరకు ఆయన ఏమి చేయనున్నదీ తెలియదు.

ప్రజాందోళన దృష్ట్యానూ, పరిస్థితుల కారణంగానూ బుడమేరు రిజర్వాయరు అవసరమని మంత్రులలో ఎక్కువ మంది గ్రహించినా ఈవ్యవహారం కాలయాపనలోపడుతుంది. ఇక ఆగస్టునెలలో వర్షాకాలం ప్రారంభమవుతుంది. కనుక చెయ్యవలసి అనుకున్నా కూడా, పేడకు తప్ప-చెప్పుకోతగ్గంతవిపరీతాలు జరగవు.

దక్షిణ కొరియా ఉపాధ్యక్షుని ఎన్నిక

రిపక్షం ప్రత్యర్థి గెల్పే సూచన

సియోల్, మే 17: 55% పైగా వోట్లతో మూడోసారి దక్షిణ కొరియా అధ్యక్షుడుగా ఎన్నికైన సింగ్మన్‌రీ కి, బహుశా ప్రత్యర్థి పక్షానికి చెందిన అభ్యర్థి ఉపాధ్యక్షుడుగా ఎన్నికకావచ్చు.

కాని ప్రస్తుతం ఈఅభ్యర్థి, జాంగ్ ప్రాణభయంవల్ల అజ్ఞాతంలో ఉన్నాడు. ఇతనికి వోట్లు యెక్కువ వేస్తున్నా, పరాజయం పొందినట్లు చూపడానికి సింగ్మన్‌రీ ఏదో మాయ చెయ్యగలడని జాంగ్ అజ్ఞాతంలో రహస్యంగా ఒక విలేకరితో అన్నాడు.

ఉదజని బాంబు ప్రయోగం మళ్లీ వాయిదా

మాంట్ మెక్లీశాక, మే 18:— పసిఫిక్ అనుకూలంగా లేకపోవడంవల్ల బికినీలో అమెరికన్లు ఉదజని బాంబు ప్రయోగాన్ని ఆపుచేయడంలో మళ్లీ వాయిదా వేశారు. కనీసం రెండురోజులు వాయిదా పడుతుందని తెలుస్తున్నాయి.

సెలెక్ట్ — మద్రాసు
ఆదివారం 20-వ తేదీ ఉ॥ 10 గంటలకు
యోగి వేమన (తెలుగు)
* రాజమ్మ * నాగయ్య

కావలెను

తగిన అర్హతలు గల ఇద్దరు మండి గుమస్తాలు, ఒక డ్రాయింగు టీచరు కావలెను. స్త్రీలే దరఖాస్తు చేయవలెను. స్థానిక సంస్థల స్కూలులో జీతము యివ్వబడును.

కరస్పాండెంట్, సి. బి. ఎం. బాలికల ట్రేయినింగు, మరియు వి. బి. ఎం. మిడిల్ స్కూలు, కాకినాడ.

పారిశ్రామిక, వాణిజ్యశాఖ-ఆంధ్ర స్టేట్
(నోటిఫికేషన్)

క్రింద వివరింపబడిన యోగ్యతలుగల అభ్యర్థులనుండి ఒక సీనియర్ కాయిర్ ఇన్‌స్పెక్టర్‌గా నెలకు రు. 90-5-180 స్కేలు జీతముమీద పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపూరు తాలూకా, మూగలదీవులలోని కాయిర్ ప్రొడక్షన్ కమ్ ట్రేయినింగ్ సెంటర్‌లో పని చేయుటకై క్రింది సంతకముదారులకు 25-5-56 తేదీలోగా చేరగలట్లు దరఖాస్తులు కోరబడుచున్నవి.

యోగ్యతలు:

1. కాయిర్ ప్రొడక్షనులో మేకానికల్ స్కూలు నుండిగాని ఒక సర్టిఫికేటుపొందు యుండుట, కనీసము విద్యా యోగ్యతలు III ఫారము.

2. పి సంస్థలోనైనా కాయిర్ పరిశ్రమలో పక్షాని అనుభవము కనీసం 5 సం॥ పైబడి కలిగియుండ వలెను. లేదా అయిదు సంవత్సరములు ఒక పెద్ద సంస్థలో ఇన్‌స్పెక్టరుగా అనుభవము కలిగి యుండవలెను.

3. తెలుగులో బోధించ కలిగి యుండవలెను.

4. వయస్సు: 40 సం॥ ల లోపుగా యుండవలెను.

డైరక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు (ఆంధ్ర స్టేట్)
20, ఆర్చిబర్ రోడ్, పైలాపూరు మద్రాసు-4.

ఆంధ్ర ప్రభుత్వ ఎలెక్ట్రిసిటీ
డిపార్టుమెంటు
మాన్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు, కృష్ణానది, కాశీపల్లి పవర్ హౌస్ వద్ద కంట్రోల్ పనికొరకు, రిటేనర్ పద్ధతిపై ఒక్కటి మాత్రమే.
నెం. ఎ-81/MA-11; తేదీ: 19-5-1956
కనీస జీతము రెండెర్లు క్రింద నిర్ణయించిన జీతపు స్కేలు 80-5-1956 నుండి 8 గంటలలోగా చేరేట్లు ఉద్యోగము.
కనీస విద్యార్హత: ఇంటర్ సైన్సు లేదా సమానము లేదా 5,000/-
పని: పవర్ హౌసులో కంట్రోల్ చేయుటకు సరిపడు:
పని అనుభవము కనీసం 1 జిల్లా ఫిరిటు క్రింద చేసిన పనులకు సీలు చేసిన రెండర్లు దరఖాస్తులతో పాటు పంపగోరడమైనది.
పనిచేయు ఎక్కడ నివాసము
(1) తిరుమలలో 10 రెండర్లు సీల్డు నివాస గృహములు. A టైపుని కట్టుటకు, రు. 50,000
(2) తిరుమలలో 20 రెండర్లు సీల్డు నివాస గృహములు. B టైపుని కట్టుటకు రు. 70,000
(3) ఉక్కు ట్రస్సెస్ 20 నుండి 25 అడుగుల కొలతలలో సప్లయి చేయుట.
(4) ఎం. ఎస్. రాడ్స్ 1/2" 70 టన్నులు
" 1/4" 80 టన్నులు
" 3/8" 70 టన్నులు
(5) పేపరు కొయ్య పొడవు తలుపులు, కిటికీలు ఒక్కొక్కటి 100 వంతున సప్లయి చేయుటకు.
రెండరు పత్రములు దేవస్థానము సివిల్ ఇంజనీరుగారి ద్వారా 4 వ అంతస్తుమనకు తప్పు పెట్టు 1-టికి రు. 5/-ల వంతున చెల్లించి, పొందవచ్చును. రెండర్లు పా॥ 4 గంటలకు విప్పి తనిఖీ చేసెదరు.
సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి. టి. దేవస్థానములు, తిరుపతి.

పండిత ఓ. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు బలమునకు
ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్, మదరాసు - 17.

బొగ్గురవాణా స్తంభన

నాలుగవరోజు సమ్మె

కొత్తగూడెం మే 17: ఇవాళ దోర్నకల్, కాజీపేట కేంద్రాలలోని షెడ్ మన్ సమ్మె నాలుగోరోజు.

సింగరేణి, కొత్తగూడెం, తాండూరు బొగ్గు గనులనుంచి బొగ్గు రవాణా ఆగిపోయింది.

ఇద్దరు డ్రైవర్లు ఎలాగో ఒకప్రయాణీకుల రైలును ఇక్కడకు తీసుకురాగలిగారు.

మధ్య మహాసభ

మద్రాసు, మే 17: అఖిలభారత మధ్వమహాసభ కోయంబత్తూరులో యీ నెల 27, 28 తేదీలలో జరుగుతుంది. సనాతనధర్మాన్ని వ్యతిరేకించే తీర్మానాలు మినహా, నిర్మాణాత్మక సూచనలు, పలహారులగల తీర్మానాలను స్వీకరిస్తారని మధ్వమహా మండల అధ్యక్షుడు శ్రీ పేజావర్ మఠ స్వామీజీ ప్రకటిస్తున్నారు.

తెనాలి మునిసిపాలిటీ
రెండరు నోటీసు

తెనాలి మునిసిపల్ ఆయుర్వేదిక్ మెయిన్ డిస్పెన్సరీకి గానూ, మూలికలు పగైరాలు, 1956-57 సం॥ నకు సప్లయి చేయుటకుగాను సీలు చేసిన రెండర్లు 31-5-56 సాయంత్రం 8 గంటల వరకు మునిసిపల్ కమిషనరు గారిచే మునిసిపల్ ఆఫీసులో తీసుకోబడును. రెండరు డిపాజిటు రు. 50/-లు ముందుగా మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి తగు రసీదు రెండరుతో దాఖలు చేయవలయును. ఇతర విషయములు మునిసిపల్ ఆఫీసులో పనిచేయు కాలమందు తెలుసుకొన వచ్చును. ఎవిమిదవాలు చెల్లించి రెండరు కాపీ పొందవచ్చును.

మహమ్మద్ షాహిదీహసన్,
కమీషనరు.

ప్రకటన

శాశ్వతంబు అయిన పాపట్ల కాపురస్తులు చేయు దాదా సాహెబుగారి మహమ్మద్ (1) పేరు అక్షరాలు సత్తారు (2) పేరు అబ్దుల్ కరీం మైనరు అయినందున గార్డియనుతల్లి పేరుమీదుగా తెలియచేయుచున్నదేమనగా -

"శాశ్వతంబు తండ్రి పేరు దాదా సాహెబు, కాపట్లగ్రామములో నివశించు కూడి రత్తయ్య, కోటరాజుపయ్యలందు కరీం అనే" అనే సర్వేక్షర వ్యాపారస్తుల భరంలో పాల్గొనవంతుభాగస్థుడైయుండు మూడు ఒకటవ. రుపాయాల ఖరీదుచేయుచున్నదిని తన స్వంతేచ్ఛనకు సంపాదించి, తేది 27-4-56 న మరణించెను. ఆయన చనిపోయినతర్వాత ఆయన పనులో పోయిన అయిన వారికి, నిజపరిస్థితులు తెలియక పరపడుచూ, పై చెప్పిన ఆస్తి, కరీం కొరకు కొనబడినదేగాని, ఆయన స్వంతమునకు కాదని నమ్మబలికి, తక్కిన భాగస్తులు, పెద్దమూయోపాయములచే, ఒకరిలేదా పస్తాలేదను ప్రాయించి రిజిస్టరు చేయించుకొనినట్లు తెలియుచున్నది. ఈ దస్తావేజు. శాశ్వతంబు బద్ధపరచ దేరదు. పేరు దాదా సాహెబుగారు చనిపోవుటకిని నిల్వయున్న రొక్కము, నిల్వ పరుకు, రొక్కలు లేల్చి శాశ్వతంబుకు రాగల భాగములను నిర్ణయించి యుండ లేదు. ఈ కారణములవల్లనే తెలిపిన ధరంతో స్థిర చరాస్తుల విషయములో రొట్టి వ్యవహారములు ఎవరు జరుపుకొన్నను, అవి శాశ్వతంబుకు బద్ధపరుపబడలేదనిన్నీ; అవియన్నియూ వారివారి స్వంత జవాబుదారి పైనే జరుపుకొనవలసియుండునని, తెలియచేయడమైనది."

సి. సూర్యనారాయణరావు,
11-5-56. అడ్వొకేట్, కాపట్ల.

తిరుమల తిరుపతి దేవస్థానము లు, తిరుపతి

20-6-56 తేదీ సా॥ 3 గం॥ల లోగా గాని లేక అంతకు ముందుగా గాని క్రింద వివరించిన పనులకు సీలు చేసిన రెండర్లు దరఖాస్తులలో క్రింద సంతకము చేసిన వారికి చేరగలట్లు పంపగోరడమైనది.

పనిపేరు	ఎస్టిమేటు విలువ
(1) తిరుమలలో 10 రెండర్లు సీల్డు నివాస గృహములు. A టైపుని కట్టుటకు,	రు. 50,000
(2) తిరుమలలో 20 రెండర్లు సీల్డు నివాస గృహములు. B టైపుని కట్టుటకు	రు. 70,000
(3) ఉక్కు ట్రస్సెస్ 20 నుండి 25 అడుగుల కొలతలలో సప్లయి చేయుట.	
(4) ఎం. ఎస్. రాడ్స్ 1/2"	70 టన్నులు
" 1/4"	80 టన్నులు
" 3/8"	70 టన్నులు
(5) పేపరు కొయ్య పొడవు తలుపులు, కిటికీలు ఒక్కొక్కటి 100 వంతున సప్లయి చేయుటకు.	

రెండరు పత్రములు దేవస్థానము సివిల్ ఇంజనీరుగారి ద్వారా 4 వ అంతస్తుమనకు తప్పు పెట్టు 1-టికి రు. 5/-ల వంతున చెల్లించి, పొందవచ్చును. రెండర్లు పా॥ 4 గంటలకు విప్పి తనిఖీ చేసెదరు.

సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి. టి. దేవస్థానములు, తిరుపతి.

స్థానిక సంస్థల హక్కులు ఉద్యోగులు

అఖిల భారత సమావేశంలో చర్చ

మొరాదాబాద్, మే 17: స్థానిక సంస్థలలోని ఉద్యోగుల జీతం, పింఛను, ప్రావిడెంటుఫండు తదితర సౌకర్యాలు ప్రభుత్వోద్యోగులస్థాయితో సమానంగా ఉండాలని అష్టమ అఖిలభారత స్థానిక సంస్థల సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం, స్థానిక సంస్థల సామర్థ్యం ఆర్థికపరిస్థితి పెంపొందటానికి తీసుకోవలసిన చర్యలను సూచిస్తూ అనేక తీర్మానాలు చేసింది.

పౌర సౌకర్యాల అభివృద్ధి ప్రణాళికను అమలు జరపాల్సిన అవశ్యకతను వ్యక్తపరస్తూ అవసరమైన ధనాన్ని కేటాయింప వలసిందిగా యీ సమావేశం ప్రణాళికా సంఘాన్ని కోరింది.

జాతీయ అభివృద్ధి పంచాయతీ రాజ్యం, ప్రణాళికలు, వ్యవసాయం, పరిశ్రమలు సహకార వ్యవస్థలు, హరిజనసహాయం, లాంటి నిర్మాణాత్మక శాఖలను మేళవించి, జిల్లా బోర్డులకు అప్పగించాలని వీరు సూచించారు.

హరిజన గృహనిర్మాణ పథకాలకు నూటికి 50 వంతులు ప్రభుత్వం విరాళమిచ్చే పద్ధతిని పునరుద్ధరించాలనీ, సుంకాల వసూళ్లు, ఓడరేవులు, రేవులలో విధించే రుసుములలో స్థానిక సంస్థలకు భాగం ఉండాలనీ, వైద్యాధికారిని నియమించే స్వేచ్ఛ యీ సంస్థలకే ఉండాలనీ కోరారు.

పింఛను, ప్రావిడెంటు ఫండు పథకాన్ని అమలు జరపటంతోపాటు, పురపాలక సంఘాల హద్దుల్లో వసూలయ్యే అమ్మకం, ఆదాయం పన్నుల్లో, రహదారుల పన్నులోనూ, ఈ సంస్థలకు భాగం ఉండాలని సూచించారు.

సినిమా హాలులపై అధ్యర్యం ఉండాలనీ వినోదపు పన్ను వసూలు చేసే హక్కు యీ సంస్థలకే ఉండాలని కూడా సమావేశంలో తీర్మానించారు.

అనుమూలవీడులో గ్రామనాయకులకు శిక్షణ

కర్నూలు, మే 17: అభివృద్ధి కార్యక్రమాలను అమలుజరిపించే సందర్భంలో ప్రభుత్వోద్యోగులు తమ వైఖరిని మార్చుకుని ఇచ్ఛటికంటే ఎక్కువగా ప్రజల సహకారాన్ని సమకూర్చించాలని అనుమూలవీడు గ్రామంలో గ్రామనాయకుల శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ పి. తిప్పరెడ్డి అన్నారు. సభికులకు సాంఘిక విద్యా వ్యవహార్త శ్రీ ఎస్. వెంకటేశ్వరరెడ్డి స్వాగతం చెప్పారు. అభివృద్ధి పనులను సక్రమంగా అమలుజరపడానికి సహకరించమని వర్షార్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. శ్రీ వెంకటేశం ప్రసంగించిన తరువాత శ్రీ జి. ఆదినారాయణ రెడ్డి వందన సమర్పణ చేశారు.

కి॥ శే॥ కాళ్లకూరి కృష్ణమూర్తి

కర్నూలు, మే 17: గాంధీజానే శ్రీ కాళ్లకూరి కృష్ణమూర్తి తమ 76 వ ఏట యీ నెల 14 న మరణించిన వార్తనిని మంత్రి శ్రీ అప్పన్న తమ తీవ్ర సంతాపం వెల్లడించారు.

వందేమాతరం, విదేశీ వస్త్ర బహిష్కారం, పుష్యమాస నుంచి యిటీవల వరకు ఆయన నిర్వహించిన పాత్రను పేర్కొంటూ ఆయన అనర్హ ప్రాయుడుగ జీవించాడని శ్రీ అప్పన్న తమ సంతాప ప్రకటనలో పేర్కొన్నారు. జమీందారీ వ్యతిరేక పోరాటంలో ఆయన పాత్ర వివరిస్తూ శ్రీ కాపుకొండ జిల్లాకు ఆయన చేసిన సేవను వుగ్గడించారు. వారి కుటుంబానికి తమ సానుభూతి తెలిపారు.

సూళ్లూరుపేట గ్రంథాలయం

సూళ్లూరుపేట, మే 14: సూళ్లూరుపేట పంచాయతీబోర్డు నిర్మించిన గడియార స్తంభానికి, సరస్వతీ గ్రంథాలయం భవనానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ రామానుజరావునాయుడు నిన్న ప్రారంభోత్సవం చేశారు. సూళ్లూరుపేట ఆసుపత్రిలో కొత్త భవనానికి వైద్యశాఖ డైరెక్టరు మేజర్ కె. ఎస్. రావు ప్రారంభోత్సవం చేశారు. సభకు కె. వి. సోమయాజులు అధ్యక్షత వహించారు. భరత నాట్యం విజయకౌశలోత్సవం తరువాత శ్రీ కె. రాజగోపాలశెట్టి వందన సమర్పణ చేశారు.

మాచర్లలో ఉద్యానవనం

మాచర్ల, మే 16: స్థానికాభివృద్ధి పనుల పథకం ప్రకారం మాచర్ల పంచాయతీ కట్టించిన ఉద్యాన వనానికి స్థానిక పరిపాలనా శాఖ మంత్రి డాక్టరు ఎ. బి. నాగేశ్వరరావు ఈ నెల 19 వ ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ కాశు బ్రహ్మానందరెడ్డి పతాకోత్సవం చేస్తారు. శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, కె. బి. చలపతిరావు మొదలైన వారు ప్రారంభోత్సవానికి వస్తారు.

అహోబిల మఠాధిపతి

మదరాసు, మే 16: అహోబిల మఠాధిపతి శ్రీ అళగిరి సింగర్ స్వామీజీ ప్రస్తుతం ఆంధ్రజిల్లాలలో పర్యటిస్తున్నారు. 21-వ తేదీన అహోబిలం చేరి బుధవారం 23 వ నరసింహ జయంతి ఉత్సవాన్ని చేస్తారు. 20 వ తేదీనాటికి శ్రీ స్వామీజీ చాగలమర్రి చేరుతారు.

అధికారం వల్ల ప్రయోజనాలు

శ్రీ రాజలింగం అభిప్రాయం

ఈమని, మే 15: "అధికారంలో ఉన్నాం కనుక అందరికోరికలను నెరవేర్చుతామని చెప్పలేం. కాని, అధికారంలో ఉన్నంతకాలం మాల్లో ఎవరికీ ఎటువంటి అపకారం జరగకుండా చూస్తామని మాత్రం హామీ ఇవ్వగలను." అని నిన్న ఇక్కడ జరిగిన సమ్మానసభలో హైదరాబాదు ఉపమంత్రి శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం అన్నారు. సభకు శాసనసభ్యుడు శ్రీ పుతుంబాక శ్రీరాములు అధ్యక్షత వహించారు. సభికులకు శ్రీ రాజలింగాన్ని శ్రీ శ్రీరాములు పరిచయం చేశారు.

దేశాభివృద్ధి కార్యక్రమాలలో కాంగ్రెసుతో పూర్తిగా సహకరించాలని కాంగ్రెసేతర పక్షాలే నిర్ణయించుకుంటున్న పరిస్థితులలో కొందరు కాంగ్రెసువారి కాంగ్రెసుతో సహకరించకపోతే సంస్థకు ఇక భవిష్యత్తు ఉండదని శ్రీ రాజలింగం అన్నారు. శ్రీ రాజలింగం ఇంకా ఇట్లా చెప్పారు: "పదిమందికి ఉపయోగపడే పనులు కూడా ఏ ఒకరిద్దరి కారణంగానో ఆగిపోవడం జరుగుతున్నది. ఈ పద్ధతి మారాలి. అభివృద్ధి పనులను జరిపించడంలో ప్రజలు అధికారులతో పూర్తిగా సహకరించాలి. పెద్దపెద్ద హోదాలతో ఉండి అందరి కోరికలను నెరవేర్చుతామని చెప్పలేం. కాని, పెద్ద హోదాలో ఉన్నంతకాలం ఎవరికీ ఎటువంటి అపకారం జరగకుండా చూస్తామని మాత్రం హామీ ఇవ్వగలను."

"విస్తృతరాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ ఉభయప్రాంతాల మధ్య సన్నిహిత సంబంధాలు పెంపొందాలంటే యీ రెండు ప్రాంతాలలోని రాజకీయ సాంఘిక ఉద్యమాలను మేళవించి సమిష్టిగా నడిపించాలి."

శ్రీయుతులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పి. రాఘవరాజు, ముదిగొండ జ్వాలాపతి లింగశాస్త్రిగారలు ప్రసంగించారు. శ్రీ పెద్దిరాజు సూర్యనారాయణ స్వాగతపత్రం సమర్పించి పద్యాలు చదివారు. శ్రీ అంచా శివయ్య వందనసమర్పణ చేశారు.

శ్రీ విశ్వనాథం కార్యక్రమం

మద్రాసు, మే 16: కంపెనీల చట్ట నిర్వహణ సంఘాధ్యక్షుడు శ్రీ కె. వి. విశ్వనాథం ఈ నెల 18 వ ఆంధ్ర వాణిజ్య మండలి సభ్యులను కలుసుకొని మాట్లాడతారు. 19 వ తేదీన స్టేట్ బ్యాంకులో జరిగే కంపెనీల చట్టం పనిపై సంఘ సమావేశంలో పాల్గొంటారు. 19 వ తేదీన దక్షిణ భారత వాణిజ్యమండలి సభ్యులను కలుసుకుంటారు. 20 వ తేదీన ఆకాశవాణి పిల్లల కార్యక్రమానికి హాజరవుతారు. 21 వ తేదీన మద్రాసు వాణిజ్య మండలి సభ్యుల ఉపసంఘం సభ్యులతో గోష్ఠి.

సొరా వ్యాపారులకు శిక్షలు

ఇందరు, మే 14: జొంగ సొరా పుంచుకున్న నేరానికి సుంధిస్వామి, కొండడ సుబ్బారావుకు 1½ నెలల కఠిన శిక్ష, 6 గ్యాలన్ల సొరా పుంచుకున్న నేరానికి మల్లాయ మనుమలక్ష్మికి 8 నెలల శిక్షను, సబ్ మేజిస్ట్రేటు శ్రీ ఎ. వేణుగిరిరావునాయుడు విధించారు. త్రాగిన నేరానికి మరో ముగ్గురికి జరిమానాలు విధించారు.

మద్రాసు, మే 16: కడపజిల్లా చిన్న సురువలూరు గ్రామస్థుడు శ్రీ పాలగిరి బాల ఓబులరెడ్డి 6½ ఎకరాల భూమిని విజయాబాబ్ ఉద్యమానికి దానం గా యిచ్చారని పత్రికా గోదావరి జిల్లా భూదాన యజ్ఞసమితి సంయుక్త కార్యదర్శి శ్రీ వేలిరెడ్డి సత్యనారాయణరెడ్డి తెలుపుతున్నారు.

గుంటూరుజిల్లా ప్రజా సోషలిస్టులు

తెనాలి, మే 15: జిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుల ఆహ్వానితుల సమావేశం శ్రీ నన్నపనేని వెంకట్రావు అధ్యక్షతన మొన్న జరిగింది. శ్రీ హెచ్. ఆర్. సూర్యనారాయణ నిర్వహిక సభనిచారు. శ్రీ జి. పి. కొండయ్య పార్టీ నిర్మాణంపై ప్రసంగించారు.

శ్రీ అయ్యచిగుల నారాయణమూర్తి నిరాహార దీక్షను విరమింపజేసి స్థానిక ప్రజల సమస్యలను అధికారులు విచారించాలని కోరారు. గుంటూరు విజయవాడ పురపాలక సంఘాలను రద్దుచేయాలన్న వార్తపట్ల ఆందోళన ప్రకటించారు. కాళధాన్యం దుకాణాలు తెరవాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర వార్తలు

బాపట్ల

పట్టణ కాంగ్రెసు సంఘం యీ నెల 18వ శ్రీ యల్. వి. మనోహరరావు అధ్యక్షతన సమావేశమై రాబోవు పురపాలక ఎన్నికలలో పోటీ చేయాలని తీర్మానించింది. రాష్ట్ర కాంగ్రెసు ఆమోదాన్ని కోరింది.

పామర్రు

శంకర జయంతి యీ నెల 11 వ శ్రీ టి. వి. ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. శ్రీ కోగంటి దురామలింగేశ్వరరావు, శ్రీ టి. వి. వి. ప్రసన్నారావు ప్రసంగించారు.

కాకినాడ

ఋషీకేశంలోని దైవచింతన సంఘ శాఖ ఒకటి యీ నెల 8 వ ఏర్పాటయినది. శ్రీరామ కిరణ్ శాస్త్రి స్వామి శిష్యానందవారికి గురుపూజ జరిపారు. సమావేశానికి శ్రీతో పెళ్లికృష్ణ బ్రహ్మశాస్త్రి అధ్యక్షత వహించారు. ఆత్మస్వరూపానంద ప్రసంగిస్తూ సంఘ లక్ష్యాలు వివరించారు.

తిరుత్తని

నందివనిదీ తీరమున శ్రీ గణపతి స్వాములవారి ఆశ్రమంలో ఈ నెల 14 వ తేదీ జరిగినసభలో శ్రీ ప్రణవానందస్వాములవారు భగవద్గీతా రహస్యము- ఆత్మానాత్మ వివేకములను వివరించి గూర్చి ఉపన్యసించారు. శ్రీ స్వాములవారు దక్షిణ దేశయాత్రి చేస్తూ ఇక్కడకువచ్చి వెళ్ళారు.

కర్నూలు

మోటారు డ్రైవర్లు, కండక్టర్లు తనిఖీ సిబ్బంది మే 14 వ శ్రీ ఆర్. వి. శేషాద్రి అధ్యక్షతన సమావేశమై మోటారు కార్మిక సంఘాన్ని స్థాపించారని నిశ్చయించారు. శ్రీ ఆర్. వి. శేషాద్రి, శ్రీ యస్. రాజా, శ్రీ కె. వెంకటస్వామి, ప్రభృతులతో అధ్యక్ష సంఘం ఏర్పాటు చేశారు.

కార్మికులకు గృహవసతిని యజమానులు కల్పించేలాగున చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

అళ్లగడ్డ

పొంగసారా 8 గ్యాలన్లు పుంచుకున్నందుకు పెదిడ ఎరుకు లన్నకు ఆళ్ళగడ్డ స్పెషలకోర్టు జడ్జీ మేజిస్ట్రేటు 8 నెలల కఠిన శిక్ష విధించారు.

కాకినాడ

శ్రీ నందూరి సుబ్రహ్మణ్యశర్మ నెలరోజులనుంచి బాలికిరామాయణంపై ఉపన్యాసాలిస్తున్నారు. వారికి యీ నెల 18 వ శ్రీ ఉప్పలూరి గణపతి శాస్త్రి అధ్యక్షతన సన్మానం జరిగింది.

కాండ్రకోట

శ్రీ కోటా వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమాజికోన్నత సంస్థ అధికారులు యీ నెల 11 వ సభ ఏర్పాటుచేశారు. శ్రీ పి. బంగారురాజు శ్రీ పెనూటూరి రామమోహనరావు, శ్రీ పి. ఉప్మాకర రావు, ప్రసంగించారు. శ్రీ డి. ఎ. ప్రసాదరావు గ్రామసహకారం విషయమై మాట్లాడారు. శ్రీ గాజు వెంకటప్పారెడ్డి జవాను పరిసానుసరించి మాట్లాడారు. కమూరి సత్యనారాయణ జాతీయగీతం పాడింది. శ్రీ బంగారు రాజు వందనసమర్పణ చేశారు.

పలమనేరు

మే 15 రాత్రి బజారువీధిలో ఒక యిల్లు అగ్నిప్రమాదానికి గురియైంది. పెరటిలోవున్న వంటచెరకు, కొయ్య సామానులు కాలిబోయాయి. చుట్టుప్రక్కలవారు వెంటనే సహాయపడినందుల నదుపులోకి తెచ్చారు.

అయిజ (కర్నూలుతాలూకా)

భారతసేవక సమాజం నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని శ్రీ బల్లూరి బసవరాజు యీ నెల 12 వ పందర్శించి విద్యార్థులకు హితవుచెప్పారు. సమాజసేవ ప్రాధాన్యం వివరించారు. మూఢనమ్మకాలను రూపుమాపడానికి కృషి చేయాలని ఉద్బోధించారు. శ్రీ పి. పుల్లారెడ్డి వందన సమర్పించారు.

శ్రీ లక్ష్మణ బాబూజీ కొంజా యీ శిబిరాన్ని సందర్శించారు. శ్రీ పి. పుల్లారెడ్డి స్వాగతమిచ్చారు. శ్రీ కొండా ప్రసంగిస్తూ విద్యార్థులు వినోబాజీ దానత్రయ సూత్రాన్ని భాగా అవగాహన చేసుకోవాలని, కుటీర పరిశ్రమలను పెంపొందించాలని కోరారు. శ్రీ యం. జయతీర్థాచార్య వందన సమర్పించారు. సహకారశాఖ బలప చిత్రం ప్రదర్శించింది.

బందరు

పర్కిట్ పేటలోని శ్రీ సరస్వతీ పాఠశాల వార్షికోత్సవం మే 18 వ శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి అధ్యక్షతన జరిగింది. శ్రీ వై. వి. నరసింహారావు నివేదిక చదివారు. శ్రీయుతులు వై. ఆదినారాయణ, సి. రామకృష్ణరావు, సి. హెచ్. సుబ్రహ్మణ్యం, ప్రసంగించారు.

వేదవిద్యత్ ప్రవర్తకసంఘ సప్తమ వార్షికోత్సవం యీ నెల 18వ ప్రారంభమైనది. శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి స్వాగతమిచ్చారు. శ్రీ విద్యాశేఖర భారతీస్వామి సభను ప్రారంభించారు. శ్రీ యం రామకృష్ణయ్య వందన సమర్పించారు.

పురపాలక సంఘ ఎన్నికలు

కొన్నిచోట్ల కాంగ్రెసు అభ్యర్థులు

ప్రదేశసంఘ నిర్ణయం

కర్నూలు, మే 17: వచ్చే నెలలో జరిగే పురపాలక సంఘాల ఎన్నికలలో కొన్ని పట్టణాలలో మాత్రమే కాంగ్రెసు పోటీచేస్తుంది. మిగతా పట్టణాలలో వ్యక్తిగతంగా కాంగ్రెసువారు వారి భాగ్యంపై పోటీ చేయడానికి అనుమతిస్తారు.

పురపాలక సంఘాల ఎన్నికలలో పోటీ చెయ్యరాదని సిద్ధాంతరీత్యా నేడిక్కడ జరిగిన సమావేశంలో ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది. ఆయా ప్రాంతాలలోని ప్రత్యేక పరిస్థితులదృష్ట్యా పురపాలక సంఘాల ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ పాల్గొనాలని అక్కడి కాంగ్రెసు సంఘాలు, కాంగ్రెసువారు అభిప్రాయపడితే అభ్యర్థుల నిర్ణయానికి తాత్కాలిక సంఘాలను నియమించే అధికారాన్ని ప్రత్యేక కాంగ్రెసు అధ్యక్షులకే, కార్యదర్శికి ఇచ్చారు.

కాంగ్రెసు పార్టీ పురపాలక సంఘాల ఎన్నికలలో పోటీ చెయ్యాలని చాలా మంది సభ్యులు అభిప్రాయపడ్డారు. పార్టీ పద్ధతులలో పురపాలక సంఘాల ఎన్నికలలో పోటీచేస్తే జరగబోయే కాసవ సభ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలలో విపరీత పరిణామాలు సంభవిస్తాయని ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వాదించారు. కేవలం స్థానిక సమస్యల ప్రాతిపదికగా జరిగే ఎన్నికలలో కాంగ్రెసు పాల్గొని అయినా ఏమి జరుగుతుందో చూద్దామన్నట్టు వ్యవహరించండ మీలు లేదని కూడా శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

పోలీసులకు ప్రజల సహకారం

బందరు, మే 14: రాబర్టుసన్‌పేట పోలీసుస్టేషనులో డి. యస్. పి. శ్రీ కె. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో పట్టణంలో జరుగుచున్న నేరాల నిరోధానికి పోలీసువారికి సహాయపడేందుకు సంఘాలు ఏర్పాటు చేశారు.

రాబర్టుసన్‌పేట, చమ్మకమంపేట, జగన్నాథపురం ప్రాంతాలకు శ్రీ ఆరు మూరు కోటేశ్వరరావు అధ్యక్షుడుగను, నూకల నాగేశ్వరరావు, పిడుగు రాజులింగయ్య, మాటూరి రామశాస్త్రి, పులవర్తి విశ్వేశ్వరాధంగారలు సభ్యులుగ, రామానాయుడుపేట, బుట్టయ్యపేట, చిలకపట్టణాలకు, పి. యస్. చలపతిరావు అధ్యక్షులుగ, బుర్రా వెంకటస్వామి, వంగా వెంకటేశ్వర రావు, మిరియాల అప్పారావు, నల్లా వేదవాయకోగారలు సభ్యులుగ, ముస్లిం పాకా, నిజాంపేట, బలరామునిపేటలకు శ్రీ జాయండు నాగేశ్వరరావు అధ్యక్షులుగ, వందపెట్టి కృష్ణారావు, నిన్నకోట రామలింగం, అనుముకొండ నారాయణ, దుబ్బుల బసవయ్యగారలు సభ్యులుగ ఏర్పాటుచేశారు.

చీరాలదగ్గరకారు కిందపడి ఒకని మృతి

చీరాల, మే 15: నిన్న సాయంకాలం కారంచేడునుంచి చీరాలకు వస్తున్న ఒక మోటారుకారు ముక్కాల రాఘవులుమీదుగా పోయింది. ఆయన కాలు విరిగింది. ఆసుపత్రిలో చేర్చారు. రాఘవులు మరణ వాంగ్మూలాన్ని చీరాల సబ్ మేజిస్ట్రేట్ నమోదు చేసుకున్నారు. రాఘవులు నిన్న రాత్రి మరణించాడు. కేసాన్ని కారును పరీక్షించారు. ప్రమాదంలో తగిలిన గాయాల వల్ల రాఘవులు మరణించాడని చీరాల పోలీసులు పంచాయతీలో నిర్ణయించారు.

బేతపూడిలో అగ్నిప్రమాదం

రేపల్లె, మే 17: బేతపూడి గ్రామంలో మొన్న అగ్నిప్రమాదం జరిగింది. మూడు గోడ్లసావళ్ళు పరశురామప్రీతి అయినవి.

అలమూరు

తరుణ సాహితీసమితి ఆధ్వర్యాన శంకర జయంతి జరిగింది. శ్రీయుతులు పురాణపండ రామమూర్తి, పరనీంహ దేవర జనార్దనశాస్త్రి, ప్రోలాప్రగడ సత్యనారాయణమూర్తి, దుద్దు శ్రీరామచంద్రమూర్తిగారలు ప్రసంగించారు.

మహబూబాబాద్

మానుకోట పర్తకసంఘం ఆధ్వర్యాన శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవం జరిగింది. భజనలు, హరికథా కలక్షేపాలు, అన్నదానం జరిగినవి.

బల్లిపాడు

తణుకు తాలూకా బల్లిపాడు సారస్వత సంఘ వార్షికోత్సవం శ్రీ పుసులూరి కోదండరామయ్య అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు పి. వీరభద్రరావు, డి. ముపలయ్య, వి. లక్ష్మీనారాయణమూర్తిగారలు ప్రసంగించారు. సారస్వత సంఘానికి ఈ దినవ కార్యవర్గం ఎన్నికైనారు. అధ్యక్షుడు శ్రీ పి. వీరభద్రదాసు, ఉపాధ్యక్షుడు శ్రీ లక్ష్మీనారాయణమూర్తి. కార్యదర్శి శ్రీ వి. సుబ్బారావు, కోశాధికారి శ్రీ వి. రామమూర్తి, పర్యవేక్షణాధికారి శ్రీ పి. వి. నరసింహం.

ఆకాశవాణి

ఆదివారం, మే 20

విజయవాడ

ఉ॥ 5-50 స్వాగతం 6 55 ప్రసార విశేషాలు 7 తెలుగు వా. 7-15 సుదర్శనము బి. బలె 7-30 ఎ. బలె 8 అం. వా. 8-15 వాద్య సంగీతం విజయ విద్యాసుడు 8.30 సంస్కృతము కార్యక్రమం.

మ॥ 10 అ॥ భా॥ సంగీత కార్యక్రమం. శాస్త్రీయ సంగీతం(ఢిల్లీ నుండి రికా) ఎస్. ఎస్. రతిన్‌జంకర్.

మ॥ 1 (మదాసుబలె 1.30 బి. బలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు

మంత్రివర్గంలో ఐక్యత ఉన్నది

శ్రీ సంజీవయ్య వెల్లడి

శ్రీకాకుళం, మే 18: మంత్రి వర్గంలో పూర్తిగా మంత్రి వర్గానికి ప్రజలకే కాంగ్రెసుకు సమ్మతమేనని వారి అభిప్రాయాలున్నాయని వార్తలు వస్తున్నందున కాంగ్రెసు కార్యకర్తలలో ఏమాత్రం ఐక్యత సన్నగిల్లదని శ్రీ కళ్లా జగన్నాథం గేదు జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి శ్రీ సంజీవయ్యకు సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో తెలియజేశారు.

ఎంత తీవ్ర సమస్యలనుకున్నా మంత్రివర్గం పాటుపడుతూ ఒకరికొకరు సహకరించి, ఐక్యతతో పనిచేస్తోందని, ఐక్యతకు తావులేదని ఎద్దు

మంత్రి నిన్న రాత్రి వచ్చారు. కాంగ్రెసు నాయకులు, అధికారులు అనధికారులు పలువురు స్వాగతమిచ్చారు.

రాత్రి ఉన్నత పాఠశాలలో జరుగు జనసమితి కార్యవర్గ సమావేశం జరిగింది. శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ సంగాన నివేదిక చదివారు.

శ్రీ రాజ్యం లక్ష్మి నరసింహంగారు జిల్లా సమస్యలు గురించి ప్రసంగించారు. మంత్రి శ్రీ సంజీవయ్య "పాటవం" అనే పాటను ప్రదర్శించారు. ఏజెన్సీలో పనులు అభివృద్ధి పరిచి ఇవ్వగలిగి నందుకు మంత్రి తమ సంతోషం వెల్లడించారు.

పాఠశాల పైభాగానికి యాంఫిథియేటర్ శ్రీ సంజీవయ్య ప్రారంభం చేశారు.

సురపాకలో స్వాగతం

సురపాకలో శ్రీ కాకర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో సభ జరిగింది.

ఇక్కడ శ్రీ కాకర్ల సూర్యనారాయణ స్వాగతమిచ్చారు. గ్రామంలో చికిత్సాలయం కార్యాలయ సమితి గృహం నిర్మాణానికు గ్రాంటు యివ్వాలని కోరారు.

శ్రీ కొప్పుగంటుల సుబ్బారావు, పుల్లయ్య, కాపువారిపుల్లయ్య, శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ పెద్దింటి రామస్వామి, శ్రీ కత్తుల పున్నయ్య, శ్రీ తమ్మనేని సుబ్బారావు, శ్రీ తిండి కాకర్ల పున్నయ్య ప్రసంగించారు.

మంత్రి సమాధానమిస్తూ యువకులు సమితిని ప్రజోపయోగ కార్యక్రమాలు అమలు జరపడం హర్షణీయమని అన్నారు.

పాటూరు కార్మికుల సంఘ ప్రారంభం

శ్రీకాకుళం లక్ష్మీనరసింహంగారు పాటూరు కార్మిక సంఘం శ్రీ సంజీవయ్య ప్రారంభం చేశారు. శ్రీకాకుడి సూర్యనారాయణ మూర్తి, శ్రీ సూర్యనారాయణ మూర్తి, శ్రీ కొప్పుగంటి

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖ సం॥ వైశాఖ శు॥ దశమి 1956 - మే 19 శనివారం
శు॥ దశమి 19.18 ఉ॥ శ॥ రా॥ 8.45
వర్జ్యం 11.4 ల 12.39 మ.
శు॥ ఏకాదశి మే 20 ఆదివారం
శు॥ ఏకాదశి 18.42 మ॥ శ॥ రా॥ 4.0
వర్జ్యం 12.14 ల 13.51 మ.

ఆంధ్రపత్రిక

ఒక దేశపు మొదటిరాజధాని
పరపర యత్రియము తన మనుమరి కగు జా
పాడంక నవిపేయనకి
కరాయజము పరపదర్శకమనుంకొన్లో
(మహాభారతము)

శ్రీ దుర్ముఖ సం॥ వైశాఖ శు॥ దశమి
శనివారం

సింగపూరు సంప్రతింపులు

సింగపూరు భవిష్యత్తు పై లండన్‌లో బాబాపు నాలుగు వారాలుగా సాగుతూ వున్న సంప్రతింపులు విఫలమైనందుకు బ్రిటిష్ ప్రభుత్వ వలస శాఖా కార్యదర్శి ఒక్కరు చాలా సంతోషిస్తున్నట్లు కన్పిస్తుంది. సంప్రతింపుల వైఫల్యాన్ని నివారించడానికి సింగపూరు ముఖ్యమంత్రి సంప్రతింపులు విఫలమయ్యేవరకూ ప్రయత్నిస్తూనే వున్నారు. స్వదేశస్థుల అభిప్రాయాలను కూడా లక్ష్యం చేయక, బ్రిటిష్ ప్రభుత్వానికి సమ్మతం అయ్యే ప్రతిపాదనలను రూపొందించినా శ్రీ డేవిడ్ మార్షల్ కృతకృత్యుడుకాలేక పోయినారు. బ్రిటిష్ ప్రభుత్వ వలస శాఖ వైఖరే సంప్రతింపులు విఫలంకావడానికి ముఖ్యకారణమని వలస శాఖా కార్యదర్శి కామన్స్ సభలో శ్రీ లెవాస్ ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలవల్ల స్పష్టంగా వెల్లడి అయినది. కామన్వెల్త్ స్వతంత్ర రాజ్యంగా ఏర్పడిన తరువాత, సింగపూర్‌లో బ్రిటిష్ అధికారం ఎంతో కాలం నిలవదు. ఆల్జీరియాలో ఫ్రెంచి విధానం విఫలమైనట్లే సింగపూర్‌లో బ్రిటిష్ విధానం విఫలంకాక తప్పదు. శ్రీ డేవిడ్ మార్షల్ ప్రతిపాదించిన, అత్యంత న్యాయమైన ప్రతిపాదనలనే బ్రిటిష్ వలసశాఖా కార్యదర్శి అంగీకరింపలేకపోయినారు అంటే రాజీ సంప్రతింపులద్వారా సింగపూరు సమస్య పరిష్కారానికి అవకాశంలేదని భావించవలసి వుంటుంది. బ్రిటిష్ ప్రభుత్వం స్వప్రయోజనం దృష్ట్యా అయినా డేవిడ్ మార్షల్‌ను బలపరచవలసివుండెను. ఆయన ప్రతిపాదనలను అంగీకరింపవలసి వుండెను. బ్రిటిష్ వలసశాఖా కార్యదర్శి పరిస్థితులకు తగిన రాజకీయజ్ఞతను, దూరదృష్టిని చూపలేకపోయినారు. ఇందుకు మున్ముందు వారే పశ్చాత్తాపపడవలసి వుంటుంది.

కార్మిక సంఘాలు

ఒక పరిశ్రమకు చెందిన పనివారందరూ ఒకే కార్మిక సంఘంలో సంఘటితమైతే ప్రభుత్వాలకు కార్మిక వ్యవహారాల నిర్వహణ సులభం కావచ్చును. కాని పరిశ్రమల నిర్వహణ, కార్మికుల సమస్యల పరిష్కారం అంత సులభం కాదు. ఒక పరిశ్రమ అనేకమంది పారిశ్రామికులు పరంగా వుండవచ్చును. ఒకపరిశ్రమలో అనేక వృత్తుల వారు వుండవచ్చును. వృత్తిని బట్టి సమస్యలు ఏర్పడుతూ వుంటవి. ఒక పారిశ్రామిక సంస్థలో వున్న సమస్యలు మరొక పారిశ్రామిక సంస్థలో వుండక పోవచ్చును. అయినప్పుడు ఒక పరిశ్రమకు చెందినవారి సందర్శి ఒక్క సంఘంలో బంధించి వేయడం ఎంతవరకు ఆచరణయోగ్యం? ఎంతవరకు ఆచరణసాధ్యం? అన్న విషయాలను శ్రద్ధగా కూలంకషంగా పరిశీలించి నమీదటగాని కార్మిక సంఘాలను పరిశ్రమల ఆధారంగా పునర్వ్యవస్థీకరించడంపై ఒక నిర్ణయానికి రాకూడదు. మద్రాసు రాష్ట్రకార్మికమంత్రి శ్రీ భక్తవత్సలంగారు కార్మిక శాఖ ఉద్యోగుల సమావేశంలో ఈ విషయమై చేసిన సూచనపై కార్మిక సంఘాల అభిప్రాయాలను తెలుసుకొని, ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావలసి వుంటుంది.

పృత్తిని బట్టి సంఘాలను ఏర్పరిస్తే, ఒక్కొక్క పరిశ్రమకు మూడునాలుగు సంఘాలు ఏర్పడవలసి రావచ్చును. అలాగాక పరిశ్రమలో వున్న వారి నందర్శి ఒకే సంఘంగా సంఘటిత పరిస్తే విభిన్న అపేక్షలు సమస్యలతో ఈ సంఘం బలహీనమై పోగలదు. ఒకే సంఘంలోని వివిధ వ్యాపకాలవారి మధ్య స్పర్థలు, వైషమ్యాలు, అసూయాద్వేషాలు ఏర్పడి సంఘం విచ్ఛిన్నమై పోవచ్చును. ఇంతే గాదు. ఒక పరిశ్రమకు చెందిన వారందరూ ఒకే సంఘంలో చేరినట్లయితే ఈ సంఘాల్లో పారిశ్రామికుల రాజకీయాలుకూడా తలెత్తవచ్చును. కార్మిక సంఘాలకు కార్మికులే నాయకత్వం వహించకలిగే వరకూ ఈ విధమైన కార్మిక సంఘాల పునర్వ్యవస్థీకరణవల్ల ప్రయోజనం ఏమీ వుండదు.

అలాగాక ప్రతి పారిశ్రామిక సంస్థకూ ఒకేఒక కార్మికసంఘం వుండి. ఆ సంఘంలో అన్ని శాఖలవారికి ప్రాతినిధ్యం, సభ్యత్వం వుంటే ప్రభుత్వ కార్మిక విధానాలను అమలు జరపడం తేలికవుతుంది. పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించడానికి ప్రతి పారిశ్రామిక సంస్థకు ఒకే కార్మిక సంఘం వుండడం అవసరం.

ఒక పారిశ్రామిక సంస్థకు చెందిన కార్మికు లందరూ ఒకే సంఘంలో వుండడం ఎక్కువ వాంఛనీయం. ఇందువల్ల కార్మికోద్యమ నాయకత్వ బాధ్యతల నిర్వహణకు కార్మికులు అవసరమైన అనుభవాన్ని పొందగలుగుతారు. పారిశ్రామిక సంస్థ వ్యవహారాల్లో బయటి వారి ప్రమేయం లేకుండా పోతుంది. కార్మిక శాఖ ఉద్యోగులు ఈ కార్మిక సంఘం ప్రతినిధులతో సహకరించి అన్ని సమస్యలను సాధ్యమైనంత వరకు సమ్మెలతో నిమిత్తం లేకుండానే పరిష్కరింపవచ్చును. రాష్ట్రకార్మిక మంత్రి ప్రతిపాదనను పరిశీలిస్తూన్న కార్మికశాఖాధికారులు ఈ విషయాలన్నింటినీ శ్రద్ధగా పరిశీలించి నిర్ణయానికి రాగలరని ఆశిస్తున్నాము.

వెనుకబడిన దేశాల అభివృద్ధి

ఫ్రెంచి ప్రతిపాదనకు రష్యా సముఖత

మాస్కో, మే 17: వెనుకబడిన దేశాలకు సహాయం చేయడంలో సహకారం కావాలన్న ఫ్రెంచి ప్రతిపాదనను జాగ్రత్తగా పరిశీలించగలమని రష్యా నాయకులు వాగ్దానం చేశారు.

పోలియట్, ఫ్రెంచినాయకుల సమావేశానంతరం ఆయుధ విసర్జన ఉభయులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగాను, స్పష్టంగాను వెల్లడించుకొన్నారు.

ఆయుధ విసర్జన విషయంలో ఏ ఒడంబడికా జరుగలేదు. పశ్చిమానియా, ఆగ్నేయాసియా దేశాలకు సంబంధించిన సమస్యలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంలోనే ఫ్రెంచి విదేశాంగ మంత్రి పినే వెనుకబడిన దేశాల అభివృద్ధికి తమ ప్రతిపాదనలను సూచించారు.

లండన్‌లో బ్రిటిషు నాయకులతో జరిగిన సంప్రదింపులలో తమ వైఖరి స్పష్టం అయిందని రష్యా నాయకులు తెలియజేశారు.

అఖిలభారత వైద్య విధానం

న్యూఢిల్లీ, మే 17: ఈరోజు రాజ్యసభలో ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీమతి యం. చంద్రశేఖర్ భారతీ వైద్య సంఘానికి సంబంధించిన చట్టానికి సవరణలను ప్రతిపాదిస్తూ ఒక బిల్లును ప్రవేశపెట్టారు. వైద్యంలో పట్టాలుపొందిన వారందరి పేర్లను అఖిలభారత వైద్యుల రిజిస్టరులో చేర్చుటకు వీలుగా కలుగజేయటానికి ఈ బిల్లు ప్రతిపాదించారు. ఇందులో వైద్యసమేట్ సభ్యులకు ప్రాతినిధ్యాన్ని ఇస్తారు. ప్రస్తుత చట్టం ప్రకారం గుర్తించని విదేశీ వైద్య పట్టాలను కలిగిన వైద్యుల పేర్లనుకూడా రిజిస్టరులో చేర్చటానికి బిల్లు అవకాశంకల్పించింది. వైద్యవిద్యలో డిగ్రీతర్వాత ఉన్నత విద్యా పరీక్షలను జరిపే విధానాన్ని నిర్ణయించటానికని ఒక సంఘాన్ని నెలకొల్పుతారు. ఈసంఘం దేశం మొత్తంమీద వైద్య విద్యలో సమానత తెచ్చేటట్లుగా నిశ్చివిద్యాలయాలకు సలహాను ఇస్తుంది.

సింగపూర్ చర్చలముగింపు

ప్రతినిధుల మధ్య విభేదాలు

లండన్, మే 17: ఒక రాజీ ప్రతిపాదన ఆధారంగా సింగపూర్ స్వాతంత్ర్యంపై రాయబారాలు తిరిగి ప్రారంభింప చెయ్యాలని సింగపూర్ ప్రధాని శ్రీ డేవిడ్ మార్షల్ నిన్న రాత్రి చేసిన ప్రయత్నం విఫలమైంది.

కొత్త ప్రతిపాదనపై సమాలోచనలు జరపడానికి బ్రిటిషు కామన్వెల్త్ సంబంధ మంత్రి శ్రీ లెవాస్ బాయిడ్ నిరాకరించారు. రాజీ సూచనపై సింగపూర్ ప్రతినిధి వరంలో అభిప్రాయ భేదాలు వున్నాయనీ, వారందరి అభిప్రాయం ఏదో నిక్కచ్చిగా తేలినప్పుడు కాని తిరిగి సమాలోచనలకు అంగీకరించరనీ శ్రీ లెవాస్ బాయిడ్ తమతో చెప్పినట్లు శ్రీ మార్షల్ తెలియజేశారు.

ఇంక స్వదేశం ప్రయాణమై వెళ్ళిపోతున్నారనీ, అక్కడ ప్రధానమంత్రి పదవికి రాజీనామా ఇవ్వగలరనీ శ్రీ మార్షల్ ప్రకటించారు.

సింగపూర్ అంతరంగిక భద్రతపై పరమాధికారాన్ని బ్రిటిషువారి చేతిలోనే ఉంచడానికి ఒప్పుకుంటూ, ఈ అధికారాన్ని ఆచారణ పరిస్థితులలో బ్రిటిషు పార్లమెంటు అనుమతితో మాత్రమే అమలు జరుపుకోవాలనేది శ్రీమార్షల్ నిన్న రాత్రి చేసిన కొత్త రాజీ ప్రతిపాదన.

శ్రీ లెవాస్ బాయిడ్ చేసిన విందులో శ్రీ మార్షల్ ఈ రాజీపద్ధతి సూచించారు. కాని "ఈ పిచ్చిపద్ధతి" పట్ల సింగపూర్ ప్రజాపక్ష ప్రతినిధులు విందుకు వెళ్లలేదు. వేరే పనులున్నాయని వంకపెట్టి లిబరల్ పోషిస్టుపక్ష ప్రతినిధులు విందుకుపోలేదు. ఇంక శ్రీ మార్షల్‌తోసహా వారి పక్షానికి చెందిన ముగ్గురు ప్రతినిధులు మాత్రమే విందులో పాల్గొన్నారు.

ప్రతినిధి వర్గంలో మిగిలిన పక్షాలకు చెందిన సభ్యులు తమ రాజీ ప్రతిపాదనను బలపరచడంవల్ల విమర్శిస్తూ శ్రీ మార్షల్ వారి వైఖరి రాజకీయ జాడంలా ఉందన్నారు.

ఈ విధంగా తమ మంత్రివర్గం పతనం చెందితే చలగా కామే అధికారం అందుకోవచ్చని లిబరల్ పోషిస్టులు ఆశపడి తమతో సహకరించలేదన్నారు.

12 లక్షలమంది సింగపూర్ ప్రజలలో కమ్యూనిస్టుల ప్రాబల్యం పెరుగుతోందని నమ్మకంగా తెలిసిన కారణం వల్లనే అక్కడ అంతరంగిక భద్రతకు బాధ్యత తమకే ఉండాలని బ్రిటిషు పాలకులు పట్టుదలతో ఉన్నారట.

శ్రీ లంక ప్రధాని సానుభూతి

కొలంబో, మే 17: సింగపూర్ స్వాతంత్ర్య సమాలోచనల వైఫల్యంపై వ్యాఖ్యానిస్తూ, ఇతర దేశాల స్వాతంత్ర్య వాంఛపట్ల ఉన్నట్లే, సింగపూర్ ప్రజల స్వాతంత్ర్యవాంఛపట్ల మా దేశపు సానుభూతి ఉన్నదని శ్రీ లంక ప్రధాని శ్రీ భండారనాయక్ అన్నారు.

బహుశా శ్రీ లంకలోని నాగా, వైశ్యానిక కేంద్రాలనుంచి బ్రిటిషు బలాలు తొలగిపోవలసిన అవసరంవచ్చి నందువల్లనే సింగపూర్‌ను బ్రిటిషు పాలకులు వొదులుకోదానికి ఇష్టపడక పోయుండవచ్చని శ్రీ భండారనాయక్ అన్నారు.

ఈ పరిస్థితిలో ప్రస్తుతానికి ఒక రాజీమార్గం కనుక్కొని, త్వరలోనే సింగపూర్ స్వాతంత్ర్యం లభించే కార్యక్రమం మొదలు నిశ్చయిస్తే మేలన్నారు.

సింగపూర్ నాగాక్రయాన్ని బ్రిటన్ అధికారంలో బదులు కామన్వెల్తుదేశాల సమిష్టి అధికారంలో ఉంచితే బాగుంటుందని వచ్చిన ఒక సూచనకు శ్రీ భండారనాయక్ ఇలా చెప్పారు: "అటువంటి పద్ధతిని శ్రీ లంకలో కేంద్రాలకు ఎమైనాసరే నేనొప్పుకోను."

కాకపోయినా కామన్వెల్తుదేశాల సమిష్టిగా రక్షణకార్యక్రమం అంటూ ఒకటి కలిపెట్టితే, అది సోవియట్ కూటానికి విరుద్ధంగా పాశ్చాత్యకూటంలో చేరినట్లే అవుతుందన్నారు. కామన్వెల్తులో ఉన్నంతకాలం కామన్వెల్తు రాజ్య రక్షణకూటం అనేది ఏర్పడిట్టూకాదు, ఏర్పడినా అందులో కామన్వెల్తుదేశాలన్నీ చేరాలని నిర్బంధంలేదు అన్నారు. రాజ్య కూటాల్లో చేరవక్కరలేకుండా కామన్వెల్తులో ఉండవచ్చువదానికి భారత దేశమే తార్కాణం అన్నారు.

పైప్రెస్ విషయంలో బ్రిటన్ కొంత ఉదారబుద్ధితో ప్రవర్తించి ఉండవలసింది అన్నారు.

కామన్వెల్తు ప్రధానులసభలో సింగపూర్, పైప్రెస్ సమస్యలు చర్చకు రావని తెలిపారు. అయితే లాంఛన ప్రాయంగా గోష్ఠిలో రావచ్చన్నారు.

అఖిలభారత వైద్య విధానం

ప్రతిపాదించారు. ఇందులో వైద్యసమేట్ సభ్యులకు ప్రాతినిధ్యాన్ని ఇస్తారు. ప్రస్తుత చట్టం ప్రకారం గుర్తించని విదేశీ వైద్య పట్టాలను కలిగిన వైద్యుల పేర్లనుకూడా రిజిస్టరులో చేర్చటానికి బిల్లు అవకాశంకల్పించింది. వైద్యవిద్యలో డిగ్రీతర్వాత ఉన్నత విద్యా పరీక్షలను జరిపే విధానాన్ని నిర్ణయించటానికని ఒక సంఘాన్ని నెలకొల్పుతారు. ఈసంఘం దేశం మొత్తంమీద వైద్య విద్యలో సమానత తెచ్చేటట్లుగా నిశ్చివిద్యాలయాలకు సలహాను ఇస్తుంది.

ఆంధ్రలో ఆయుర్వేదము

శ్రీ గొగినేని వెంకటసుబ్బయ్య

(సంయుక్త కార్యదర్శి, ఆంధ్ర ఆయుర్వేద వైద్యమండలి)

ఆంధ్రరాష్ట్రము అవతరించి ఇప్పటికి ముప్పది రెండు సూర్యులు నిండనున్నది. కాని ఇంతవరకు ఆంధ్ర ప్రభుత్వము వారు ఆయుర్వేదవైద్యమునకు ప్రత్యేకశాఖనుగాని, ప్రత్యేక ఆయుర్వేదవైద్య బోర్డునిగాని, ఆయుర్వేదకళాశాలనుగాని, ఆంధ్రరాష్ట్రమున తగిన ఆర్థికబ్రోత్సాహము లేదనే కారణముచేత ప్రారంభించలేదు. కాని కర్నూలులో జులైనెలలో ప్రారంభించబోవు మూడవ అలోపతి వైద్య కళాశాలకు మాత్రము ఆర్థికలోటు అడ్డు రాలేదు. దీనివలన ప్రభుత్వమునకు ఆయుర్వేదవైద్యముపై నున్న నిర్లక్ష్యభావము బట్టబయలగుచున్నది. శ్రీ ప్రకాశము పంతులుగారి మంత్రివర్గ కాలములో 1954 వ సం॥ జూన్ 80 వ తేదీన విద్యుక్త్ల్ డా॥ అదంట లక్ష్మీపతిగారి అధ్యక్షతన ఆయుర్వేద వైద్యనిపుణుల సంఘము కొనడానిని ప్రభుత్వము నియమించి, ఆయుర్వేదవైద్యాభివృద్ధికి ప్రణాళికను తయారుచేసి ఇయ్యవలసినదిగా కోరినది. ఆ ప్రతినిధులసంఘము 1954వ సం॥ జూలైనెలలో విజయవాడలో సమావేశములను జరుపుకొని ఆయుర్వేద వైద్యాభివృద్ధికి తగు రిపోర్టును తయారు చేసి 1954 వ సం॥ ఆగస్టు 1 వ తేదీన ప్రభుత్వమునకు సమర్పించుకొనిరి. ఆంధ్రలో ఆయుర్వేద వైద్యమునకు మంచి దినములు వచ్చినవని ఆయుర్వేద వైద్యులందరు ఉత్సాహపూరితులై యుండగా శ్రీ ప్రకాశము పంతులుగారి మంత్రివర్గము రాజీనామా ఇవ్వటము జరిగినది. పిదప కొన్ని నెలలకే ప్రస్తుత మంత్రివర్గము ఏర్పడుట వలన ఆయుర్వేద వైద్యుల మనస్సులు విరసించినవి. కాని ఈనాటి వరకు ఆయుర్వేదాభివృద్ధికి ప్రభుత్వము ఏమియూ చేయలేకపోగా మదరాసులోయున్న సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసన్ ది. 10-5-1954 వ మదరాసులో ప్రత్యేక సమావేశమును జరుపుకొని ప్రస్తుత సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసన్‌ను విడగొట్టి ఆంధ్రకు ప్రత్యేకముగా బోర్డును ఆంధ్ర ప్రభుత్వములతో ఏర్పాటు చేయవలసినదని ఏకగ్రీవముగా తీర్మానము చేసి ఆంధ్ర ప్రభుత్వమునకు పంపుకొన్నను ఆ తీర్మానముగాని, ఆయుర్వేద వైద్య ప్రతినిధుల సంఘ విజ్ఞాపనలుగాని, పరిశీలించకుండగనే ఆయుర్వేద పరిపాలన యావత్తు మదరాసు రాష్ట్ర ప్రభుత్వమునకు దాఖలు పరుస్తూ ది. 1-10-58 నుండి ఆయుర్వేద వైద్య పరిపాలన శాఖకు మదరాసు ఆంధ్ర రాష్ట్రములకయ్యే ఖర్చులో సగము జాబా మదరాసు ప్రభుత్వమునకు ఆంధ్ర ప్రభుత్వమువారు చెల్లించుటకంగీకరించుచు ది. 3-12.55 వ ఆంధ్ర ప్రభుత్వము ఒక ఉత్తరువును అమలుపరచినది. ఇందువలన ఆంధ్రలో యున్న ఆయుర్వేద ఫార్మశీలవారు, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు, ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషనకు దరఖాస్తులు పంపుకొనేవారు, మదరాసులోయున్న గవర్నమెంటు కాలేజి ఆఫ్ ఇండియన్ మెడిసన్ అధ్యక్షులు సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసన్ అధ్యక్షులు గార్లతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటలో చాలాచిక్కులుకలిగి కొలవ్యాపనజరుగుటయేగాక ఆయుర్వేద ఫార్మశీలవారు చాలకష్టనష్టములకు గురికావలసి వచ్చుచున్నది. పై విషయములన్నియు దృష్టిలో పెట్టుకొని ది. 21-8-55 వ తేదీనాడు కాకినాడలో విద్యుక్త్ల్ డా॥ అదంట లక్ష్మీపతిగారి అధ్యక్షతన ఆంధ్రలోయున్న ఆయుర్వేదవైద్య సంఘములతో పాటు ఆంధ్ర యల్. ఐ. యమ్. సంఘము కూడ కలసి సంయుక్త సమావేశము జరుపుకొని ఆంధ్రలో ఆయుర్వేద వైద్య పరిపాలనా సౌలభ్యముకొరకు ఆయుర్వేదమునకు ప్రత్యేకశాఖను ఏర్పరచవలసినదిగను, ఆయుర్వేద కళాశాలను ప్రారంభించవలసినదిగను, ఆయుర్వేద వైద్యులను రిజిస్టరు చేయుటకు ఆయుర్వేద కౌన్సిలును ఏర్పాటుచేయవలసినదిగాను ఏకగ్రీవముగా తీర్మానించుకొని ప్రభుత్వమునకు పంపుకొన్నారు. కాని ఇంతవరకు ప్రభుత్వమువారు పై తీర్మానములనుగురించి ఆలోచించినట్లు కనుపించదు. ఆంధ్రలో ఆయుర్వేద పరిపాలన శాఖను ఏర్పరచి ప్రత్యేక ఆయుర్వేద కౌన్సిలును ఏర్పరచిన ప్రస్తుతము ఆంధ్ర ప్రభుత్వము మదరాసు ప్రభుత్వమునకిచ్చిన ధనము పరిపోయినది. ఇదిగాక మిగిలియున్న ఆయుర్వేద వైద్యులనందరిని రిజిస్టరు చేయుట ప్రారంభించిన ప్రభుత్వమునకు అదనముగా సుమారు రెండులక్షల రూపాయల ఆదాయము చనుచూరియుండెడిది.

మదరాసు ప్రభుత్వమువారు 1938 వ సం॥ ఫిబ్రవరి నెలలో ఆయుర్వేదాభివృద్ధికి ఉత్తరువులను జారీచేసి మదరాసులో సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసన్ అను సంస్థను నెలకొల్పి తద్వారా దేశీయ వైద్యులను 'ఏ, బి' తరగతులుగా విభజించి ఇప్పటివరకు రిజిస్టరు చేయుచున్నారు. ఆ సంస్థలో 'బి' తరగతి దేశీయ వైద్యులకు ఆతదాది తగు ప్రాతినిధ్యము కల్పించినందున 'బి' తరగతి దేశీయవైద్యులు సభ్యులుగా ఎన్నుకొనబడుచుండిరి. ఆ సంస్థలో ఇంతవరకు జి. సి. ఐ. ఎమ్.లను 72 మంది యల్. ఐ. యమ్. మొదలగు 'ఏ' తరగతి దేశీయ వైద్యులకు 1428 మందిని, 'బి' తరగతి దేశీయ వైద్యులను సుమారు 18,000 వేల మంది రిజిస్టరు అయి ఓటర్లుగా యుండిరి. 1949 వ సం॥ మే నెలలో మదరాసు బోర్డులో 'ఏ' తరగతి దేశీయ వైద్యులకు 9 సీట్లు, 'బి' తరగతి దేశీయ వైద్యులకు జిల్లాల వారీగా నియోజకవర్గములు ఏర్పరచి 14 సీట్లు కేటాయించి ఎన్నికలు జరిపి మరి ముగ్గురు 'ఏ' తరగతి దేశీయ వైద్యులను ప్రభుత్వము నామినేట్ చేసి తీసికొన్నందున మొత్తము 26గురుసభ్యులతో బోర్డు పునర్నిర్మాణమయి నేటివరకు దేశీయ వైద్యులను రిజిస్టరు చేయుట, దేశీయవైద్య రఫ్ఫాశీలను రిజిస్ట్రేషను చేయుట, వ్యక్తులు నడుపుతున్న దేశీయవైద్య కళాశాలలను గుర్తించుట మొదలగు కార్యక్రమములను జరుపుచున్నది. అకస్మాత్తుగా మదరాసు ప్రభుత్వము 1956 ఫిబ్రవరి నెలలో ఉత్తరువులను జారీచేయుచు ఉభయ రాష్ట్రములలో గల 18,000 మంది 'బి' తరగతి దేశీయ వైద్యులను ఓటర్ల జాబితానుండి తొలగించుచు మదరాసు సెంట్రల్ బోర్డుఆఫ్ ఇండియన్ మెడిసన్‌లో 'బి' తరగతి దేశీయ వైద్యులకున్న 14 స్థానములను తొలగించి జి. సి. ఐ. ఎం., యల్. ఐ. యం. మొదలగు 'ఏ' తరగతి వైద్యులలోనే మే నెలలో మదరాసు ప్రభుత్వము ఎన్నికల కార్యక్రమము ప్రారంభించబోవుచున్నది. ఇది చాల అన్యాయమని ప్రజాస్వామిక విరుద్ధమని ఆంధ్రలో యున్న ఆయుర్వేద వైద్య సంఘాలు ఆంధ్ర మదరాసు ప్రభుత్వమువారికి విన్నపములు పంపుకొన్నను 'బి' తరగతి దేశీయ వైద్యులకు న్యాయము గలుగ చేయకుండా మదరాసు బోర్డు ఎన్నికలు జరుపబూనుట కడుశోచనీయము. ఈఎన్నికలను ఆంధ్ర ప్రభుత్వము వారు ఆంధ్రకు వర్తింపకుండా చేయవలయునని కోరుచున్నాము. కర్నూలులో గత డిశంబరు నెల ఆఖరులో జరిగిన అఖిలభారత ఆయుర్వేద మహామండలి మహాసభలలో ఆంధ్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖా మంత్రులు గ్రామవైద్యుల శిక్షణ తరగతులను ప్రారంభించుటకు ఉత్తర్వులు జారీచేసినామని ప్రకటించినారు. కాని ఇంతవరకు శిక్షణ తరగతులు ప్రారంభముకాలేదు. గ్రామ వైద్య శిక్షణ తరగతులలో చేరుటకు ఆయుర్వేద వైద్యులు అనేకులు ఎదురుచూచుచున్నారు. ఆయుర్వేద సంఘములు ప్రభుత్వమునకు సమర్పించుకొనిన మెమొరాండములు ప్రకారము ప్రతి జిల్లా కేంద్రాసుపత్రులలో గ్రామ వైద్యుల శిక్షణ కేంద్రములను ప్రారంభించిన ఆయా జిల్లాలలో యున్న ఆయుర్వేద వైద్యులకందుబాటులో యుండి సామాన్య వైద్యులందరు చేరుటకు వీలుగా యుండును. ఆయుర్వేద వైద్య సంఘాల మూడవప్రకారము గ్రామ వైద్యుల శిక్షణకు అధ్యర్థుల పెన్నుకొనుటకు ఆయా నియోజకవర్గముల ద్వారా ఎన్నికైన ప్రస్తుత సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసన్ సభ్యులలో ఒక నెలక్షను కమిటీని ఏర్పరచిన సులభముగ అభ్యర్థులు యొక్క యోగ్యతలను తెలిసికొని అభ్యర్థులు పెన్నుకొనుటకు వీలుగా యుండునుగాని, ఇతర వైద్య విధానములవారిని నెలక్షను కమిటీకి సభ్యులుగా నియమించిన గ్రామ వైద్యశిక్షణకు వచ్చు అభ్యర్థులకు అపకారము జరుగుచేనాయని భయపడుచున్నారు. ఆయుర్వేద వైద్యప్రతినిధులసంఘం నిపుణులప్రకారము ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్ బిల్లును తయారుచేసి అతి త్వరలో ప్రజాభిప్రాయమునకు ప్రచురించి నూతన ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భవించుటకు ముందే చట్టమునుజేసి అమలుజరపగలందులకు, గ్రామవైద్యుల శిక్షణ తరగతులను వచ్చే జులైనుండియైన ప్రారంభించగలందులకు ఆంధ్ర ప్రభుత్వమును కోరుచున్నాను.

బాపట్లలో ధాన్యం ధరలు

బస్తారు 21-8-0

బాపట్ల, మే 17: బాపట్లలో బస్తా ధాన్యం రు 21-8.0 అమ్ముడవుతున్నది. బియ్యం ధరలు ఇట్లా పెరిగిపోవడంవల్ల మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

బాపట్లలో దొంగనోట్లు

బాపట్ల, మే 17: స్థానిక స్టేట్ బ్యాంకులో నందరూపాయల నోటొకటి, పది రూపాయల నోటు మరొకటి మొత్తం రెండు దొంగనోట్లు దొరికినవి. తాలూకాఫీసు ఉద్యోగులు శిస్తు మొత్తాన్ని స్టేట్ బ్యాంకులో చెల్లించగా యీ నోట్లు కనిపించినవని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

104 డిగ్రీల ఎండ

బాపట్లలో ఎండ 104 డిగ్రీలకు తగ్గింది. 16 వ తేదీన కొద్దిగా వర్షం కురిసినది.

పొట్టి శ్రీరాములు ఉద్యానవనం

బాపట్ల, మే 17: ఈ పట్టణంలోని పొట్టి శ్రీరాములు ఉద్యానవనాన్ని తమ అజమాయిషీలోకి తీసుకుని అభివృద్ధి చెయ్యాలని నిన్న జరిగిన సమావేశంలో బాపట్ల పురపాలక సంఘం నిర్ణయించారు. సమావేశానికి శ్రీ పెలగపూడి సుబ్బారావు అధ్యక్షత వహించారు.

పురపాలన అభివృద్ధికావాలి

కమ్యూనిస్టుల ఎన్నికల ప్రణాళిక

విజయవాడ, మే 16: ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ దండా రాజేశ్వరరావు ఇల్లా ప్రకటిస్తున్నారు: మన రాష్ట్రంలోని పురపాలక సంఘాలన్నిటికి జూన్ నెలలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ సమయంలో పురపాలనలోవున్న కష్టాలను తొలగించడానికి, పట్టణాల అభివృద్ధికి ఏమి చేయాలో ప్రజాప్రాముఖ్యవాదులందరూ పరిశీలించవలసిన అవసరముంది.

ప్రస్తుతం మన పట్టణాలు ఆధునిక ఆరోగ్యవసతులు, పరిశుభ్ర మంచినీటి సౌకర్యాలు లేక మురికిమూటలుగా వుంటున్నాయి. చాలచోట్ల పురజనుల శ్రేయస్సు దృష్టిలో వుంచుకొని పరిపాలన సాగించే దృష్టి కొరవడింది. పురపాలక సంఘాల పరిపాలన ముఖ్యశక్తులకు, స్వార్థపరత్వానికి, ఆశ్రిత పక్షపాతానికి లంచగొండితనానికి అలవాలంగా వుంటోంది.

అందుచేత పురపాలక సంఘాలను సంకుచిత రాజకీయాలకు, ముఖ్యశక్తులకు వేదికలుగా చేయరాదని ఆంధ్ర కమ్యూనిస్టుసంఘం అభిప్రాయ పడుతోంది. అన్ని పార్టీలకు, ముఖ్యులకు చెందిన ప్రజాప్రాముఖ్యవాదులు ప్రజా శ్రేయస్సు కోరే అభ్యుదయ కాముకులు అందరూ కలసి పురపాలక సంఘాలలో తీర్చించివున్న ముఖ్యశక్తులకు వ్యతిరేకంగా పనిచేసి, కష్టాలను తొలగించేందుకు పట్టణాభివృద్ధికి కృషిచేయాలని కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేస్తూంది.

ఈ కర్తవ్య నిర్వహణకు పూనుకునే పక్షాలతోనూ, ముఖ్యులతోనూ, వ్యక్తులతోను చేతులుకలిపి పనిచేసేందుకు కమ్యూనిస్టుపార్టీ సిద్ధంగావుంటుంది. ఇందుకొరకు ఆయా పట్టణాలలోని ప్రజాప్రాముఖ్యవాదులు, పురజనుల సహకారాన్ని ఆంధ్ర కమ్యూనిస్టు సంఘం అర్థించుతోంది.

ప్రజలను ఎన్నుకున్న పురపాలక సంఘాలకు పూర్తిబాధ్యత ప్రభుత్వం యివ్వడంలేదు. పురపాలక సంఘాలకు బాధ్యతవహించిందని కమీషనర్లను వాటిపై రుద్దుతోంది. మంచినీటి చిటికి మాటికి జోక్యం కల్పించుకొని తమ పలుకుబడినిఅనుచితంగా వినియోగించుతున్నారు. ఈ విధమైన ద్వంద్వపరిపాలనను రద్దుచేయాలని, ప్రజలు ఎన్నుకున్న పురపాలక సంఘాలకు పూర్తి బాధ్యత అప్పంచాలనీ, రాష్ట్ర పురపురపాలక అధ్యక్షులు సమావేశం పంపత్సరాల తరబడిగా తీర్మానాలు చేస్తూంది. పురపాలక సంఘాలకు పూర్తి బాధ్యతను అప్పగించడం అవు పరమనీ, పట్టాన్ని ఆదిధంగా పటరించాలని ప్రజాప్రాముఖ్యవాదులందరూ కలిసి ఆందోళన చేయాలనీ, కమ్యూనిస్టుపార్టీ అభిప్రాయపడుతోంది.

ఈ విధంగా పురపాలకసంఘాలను ప్రజలకు పూర్తిబాధ్యత వహించే స్వపరిపాలనా సంస్థలుగా అభివృద్ధి చేయడానికి, పట్టణాలలో ఆరోగ్యవసతులను, విద్యాసౌకర్యాలను పెంపొందించడానికి అన్ని పార్టీల ముఖ్యప్రజాప్రాముఖ్యవాదులతోనూ, ప్రజాశ్రేయస్సుకోరే వ్యక్తులతోనూ, చేతులుకలిపి పనిచేయడానికి కమ్యూనిస్టుపార్టీ సంసిద్ధతను తెలుపుతోంది. అలా కలిసివచ్చ

ణాళిక అమలుకు ఉద్యోగుల నిజాయితీ దక్షతలు అత్యవసరం

ర్ణయాలు తీసుకొనడంలో, ప్రజా సహకారం పకరించడంలో చొరవకు అవకాశం

న్యూఢిల్లీ, మే 17: ప్రణాళికా కార్యక్రమాలు సాగు న్నప్పుడు, విధానాల నిరూపణలు అందుకు సంబంధించిన న్యాయలకంటే కూడా ఉద్యోగుల నిజాయితీ, సహకార రణ, హంగు కూర్చుకోడం, కలిసికట్టుగా పనిచేయగల ం, చాలా ముఖ్య సమస్యలు.

తీయప్రణాళికా కాలంలో నిర్వ సంబంధించిన సమస్యలలో ఇవి :-

ద్యోగులలో నిజాయితీని పెంపొం ం.

త్యేక నిర్వహణ శాఖలనూ, సాం శాఖలను నెలకొల్పడం.

ర్యక్రమ నిర్వహణకు ఎంతమంది సి కావాలో నిర్ణయిస్తూ ఉండ పెద్ద ఎత్తున అన్ని రంగాల్లోనూ కార్యక్రమాలు ఏర్పాటు ం.

పు తగినట్లుగా సత్ఫలితాలు దుకుగానూ, ప్రజాసహకారాన్ని డడం.

కార రంగాన్ని పటిష్ఠం ం.

లేకోడు, ఇల్లాటివి ఇంకా అనేక లను కూడా ఎదుర్కోవలసి ఉం అందువల్ల ప్రణాళిక అశయా న్యాల దృష్ట్యా ఆర్థిక వ్యవస్థకు వివిధ రంగాల్లో విధానాలకూ, క్రమాలకూ ముఖ్య పూర్తి సమన్వ దిగేటట్లు చూడడం ఎంతో అవ

హకులలో నిజాయితీ

హకార శాఖలో అవినీతివల్ల అభి కార్యక్రమాలలో ప్రజలవిశ్వాసం ంది. అందుచేత అవినీతిని నిర్దా డానికి ఎప్పటికప్పుడు తీసుకొంటూ ఉండాలి. సంవత్సరాలలో, కేంద్ర రాష్ట్రాలలోనూ అవినీతి శాఖలు నెలకొల్పారు. వ్యాపారులు సంపాదించిన వివరాలను ప్రభు యవలసి ఉంది. దుర్నడ క్రమంగా కొనసాగిస్తారు.

ధి సమస్య

కార్యక్రమాల జయ ద్వితీయ ప్రణాళిక నిర్వహణ నిమిత్తం తిపై ప్రత్యేక ఖాలు నెలకొల్పవలసి ఉంది. యప్రణాళికా కాలంలో నిర్వ లు ఎన్నో బాధ్యతలను నిర్వ సి ఉంది. ఇండియన్ ఎడ్మిని సర్వీసుకు ప్రత్యేకంగా లను సేకరించడానికై అప్పుడే తీసుకున్నారు.

ఈ కోణాన్ని విస్తృతమవుతున్న కార్యక్రమాల నిర్వహణకు న అర్హతలు గల సిబ్బందిని లు సేకరించుకోలేకపోతు ము. ప్రథమ ప్రణాళికాకాలంలో విషయం స్పష్టమయింది. అందు థల భారత శాఖలనుంచి కూడా ల ఉద్యోగులను కొంతమంది లను తీసుకోవడం మంచిదని చారు.

తీయ ప్రణాళికా కార్యక్రమాల ప్రభుత్వం సేకరించడల పద్ధతి వినియోగం అవుతుందని న్యాసం కలిగితే, ప్రజలు అ యివ్వడానికి ఐనుకొడరు. ప్రణాళికాకాలంలో ప్రథమ కం లేకపోతే ఎక్కువ ధనం నున్నందువ, ఈ విషయంలో గ్రత్త వహించవలసి ఉంది. న్యాయం లేకుండా, ప్రజాధనం నియోగం అయ్యేటట్లు, వెచ్చించిన తానికి పూర్తిగా పత్ఫలితాలు కలిగే చూడటానికై జాతీయ అభివృద్ధి ఒక ప్రణాళికా కార్యక్రమ వ్యవ సంస్థను నెలకొల్పింది.

అభివృద్ధిని సక్రమంగాను, బాధ్యత తంగానూ నిర్వహించే నిమిత్తం రిన పరిపాలనా యంత్రాన్ని సమ ర్చడానికి సక్రమమైన మానవిక వృక్షణం అవసరం. ప్రభుత్వో గులు అన్ని స్థాయిలలోను బాధ్య యుతంగా వ్యవహరించే అవకాశా ంజేటట్లు చూడాలి. వారు ఆదర లో పెట్టనున్న నిర్ణయాల విష యంలో ఆ నిర్ణయాలు జరిగేటప్పుడు గారినికూడ సంప్రతించాలి. శిక్షణా న్యాలు, చొరవవున్న ఉద్యోగులను యిందుగానే ఎరి, వారికి సరైన అను వం వచ్చే అవకాశాలు కల్పించాలి. రిపాలనా బాధ్యతలను సక్రమంగాను త్వరంగాను నిర్వహించేట్లు చూడా . పరిపాలనా శాఖలోని ఉద్యోగు లు, సాంకేతిక ఉద్యోగులకు, ఉద్యో లలోని వ్యత్యాసాలను తొలగించాలి. కే లక్ష్యాన్ని సాధించడానికి వివిధ ంగాలలోని వివిధ వ్యక్తులు సహకార నానుభూతులతో ఏ విధంగా వ్యవహరి స్తారో, అన్ని తరగతుల ఉద్యోగుల న్యాయ పరస్పర సహకార సామరస్యా లను పెంపొందించి ప్రభుత్వో గులు ప్రావీణ్యాన్ని పెంపొందించ డానికి ఎంతగానో తోడ్పడుతుంది.

ప్రస్తుతపు పరిపాలనాక్రమంలో కొన్ని లోపాలున్నాయి. నిర్ణయాలు చేయడం, అందుకు తగిన చొరవ చేయడం మొదలైనవి ఉన్నతస్థాయిలో మాత్రం జరుగుతున్నాయి. నిర్వహణ శాఖాధికారులు అవసరమైనంతి స్వేచ్ఛతో వ్యవహరించే అవకాశాలు కల్పించాలి. ద్వితీయ పంచవర్ష ప్రణాళికను నిర్వహించడానికి ఆర్థిక, సాంకేతిక, పరిపాలనను చిన్న వస్తువులు కల వారికి కల్పించడానికి విలువగా పరిపాలనా ఏర్పాట్లు చేయాలి. వివిధ పథకాల క్రింద కల్పించే సహాయం యొక్క నియమ నిబంధనలు దివకబద్ధవారికి ప్రయోజనం కలిగించేవిగా వుండాలి. సహకార సంస్థలను, పరస్పర సహాయ సంస్థలను నెలకొల్పడంద్వారా, యి కృషి విజయవంతి కావాలి.

ప్రభుత్వ సంస్థలు

పరిశ్రమలు, వాణిజ్యం, రవాణా మొదలైన వాటిలో ప్రభుత్వ రంగం విస్తరించ సన్నద్ధం అవ అవసరమైన సిబ్బందిని, సంస్థలను ప్రభుత్వం సమకూర్చుకోవాలి. ఉత్పత్తి, రవాణా, ప్రచారాలు, ఇనుము, ఉక్కు, వాణిజ్య శాఖలకు అత్యవసరమైన పరివాలన సిబ్బందిని సమకూర్చడానికి పారిశ్రామిక పాలన శాఖను నెలకొల్పడానికి నిర్ణయించారు. రాష్ట్రాలలోని పరిశ్రమల శాఖలకు ఉన్నతోద్యోగులను సమకూర్చడానికి కూడ ఈ శాఖ తోడ్పడగలదు.

విడి సంస్థలకు, వాటి కార్యకలాపాలకు సమన్వయ పరిచి, ప్రణాళిక వ్యవస్థీకరణ మొదలైన బాధ్యతలను నిర్వహించడానికి సక్రమమైన సంస్థలు కావల్సివున్నది. పారిశ్రామిక రంగంలో జాయింటు స్టాకు కంపెనీలు ఎక్కువ ఉపయోగకరంగా వుంటున్నాయి.

పెద్దరకం పరిశ్రమలు, వివిధ శాఖల లోను దీర్ఘకాలిక, ప్రణాళికావిధానం అవసరం.

రాష్ట్రాలలో ప్రణాళికా సిబ్బంది

రాష్ట్రాలలోని ప్రభుత్వ ప్రణాళికా శాఖలు యితర శాఖలు. కార్యకలాపాలలో సమన్వయం చాల పరిమితంగావుంది. రాష్ట్రాల ఆర్థిక సాంఘిక అవసరాలను అవి చూసుకోవాలి. వార్షిక ప్రణాళికలు, ప్రణాళికా పద్ధతుల అభివృద్ధి మొదలైనవి కూడ రాష్ట్రాలే చూచుకోవాలి, అందువల్ల రాష్ట్రాలలోని ప్రణాళికా సంస్థలను విస్తృత పరచాలి.

అందువల్ల ఒక్కొక రాష్ట్రంలోని పార్లమెంటు సభ్యులు రాష్ట్రానికి సంబంధించిన ప్రణాళికా కృషిలో ప్రత్యేక సంబంధం పెట్టుకోవాలని ప్లానింగు కమిషన్ సూచించింది. ద్వితీయ ప్రణాళికను అమలు జరుపడంలో ప్రజాసహకారాన్ని ఆ ప్రాంతాల పార్లమెంటు సభ్యుల ద్వారా సాధించవచ్చును.

వార్షిక ప్రణాళికలు

1956-57 వ సంవత్సరం లగాయతు, పంచవర్ష ప్రణాళిక ఆధారంగా ఏవిటి కాయేడు నిర్దిష్టంగా సవివరంగా వార్షిక ప్రణాళికలను తయారుచేయాలని సంకల్పించారు. ఈ విధమైన ఏర్పాటుపట్ల ప్రణాళికను అమలుజరపడంలో అవసరమైన మార్పుచేర్పులు చేసుకోవడానికి వీలులుబాటు కల్గుతుంది. విశేషద్రవ్యం, వస్తుసంపద, సాంకేతికసిబ్బందితో సహా వివిధరకాల సాధనసంపత్తిని పూర్వ పర్యక్రమాన్ని అనుసరించి సక్రమంగా కేటాయింపు చేసే విషయమై, పరిశీలన జరుపుతూ, మంత్రివర్గ ఆర్థిక సంఘానికీ, ప్లానింగ్ కమిషన్‌కు నివేదికలు సమర్పించినగలంగులకి ఒక ప్రత్యేక సంఘం ఏర్పాటు అవుతుంది. ఏవిటి కాయేడు ఆ సంవత్సరంలో సాధించిన అభివృద్ధిని సమీక్షించి ముందు వాటి వార్షిక ప్రణాళికలను రాష్ట్రాలకు ప్రతిపాదించడానికి అనుసరించవలసిన పద్ధతులు, రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులతో చర్చించి నిర్ణయించారు.

ప్రజా సహకారం

ప్రణాళికలను నిర్వహించడంలో ప్రజల సహకారాన్ని సంపాదించడం అవసరం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అంగబలాన్ని సమష్టి శ్రేయస్సుకోసం సద్వినియోగ పరచేనిమిత్తం జాతీయ వికాస కార్యక్రమాలను ఉద్దేశించారు. ఇట్టి సహకారాన్ని సాధించడానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద సమృద్ధిగా అవకాశాలు కల్పించారు. స్థానిక అభివృద్ధి కార్యక్రమం పథకంకింద గడచిన 3 విత్తులలో సుమారు 59,000 స్థానిక అభివృద్ధి పనులు మంజూరు అయినాయి. ద్వితీయప్రణాళికకింద స్థానిక అభివృద్ధి పనులకు సూ 15 కోట్లు, ప్రజా సహకార వ్యవస్థీకరణకు సంబంధించిన పథకాలకోసమని యాభై కోట్లు కేటాయించారు.

జాతీయ అభ్యుదయ సాధనలో విద్యార్థులూ యువకులూ ప్రముఖ పాత్రి వహించవలసింది. విద్యార్థి సైనిక దళం, సహాయ విద్యార్థి సైనికదళం, భారత్ స్కౌట్లు గైడ్లు, భారత సేవక్ సమాజ్, విద్యాశాఖ, ఇందుకు సంబంధించి అనేక పథకాలు తయారు చేశాయి.

ఉపాధ్యాయుల విద్యార్థుల సహకారాన్ని సంపాదించడానికి ఇటీవల ప్రయత్నం జరిగింది. ప్లానింగు కమిషన్ సూచనపై అనేక విశ్వవిద్యాలయాలలోనూ కళాశాలలలోనూ గోష్ఠులు ఏర్పాటు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలూ గ్రామీణ వర్గాలతో పాటు స్థానిక అధికారుల సహకారాన్ని కూడా సాధించాలి. జాతీయ ప్రణాళికను జయప్రదంగా నిర్వహించడంలో ప్రతివ్యక్తి ఉడుతా భక్తిగా తోడ్పడానికి చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం అవకాశం కల్పించారు. దేశంలోని ప్రతి సంస్థ ఈ ఉద్యమ నిర్వహణలో యథాశక్తిగా తోడ్పడాలి.

ప్రణాళిక ప్రచారం

ద్వితీయ ప్రణాళిక ప్రచారం నిమిత్తం రాష్ట్రాలలో రూ 6 కోట్లు, కేంద్రంలో రూ 7కోట్లు కేటాయించారు. చలన చిత్రాలు, సంచార వాహనాలు, ప్రదర్శనలు, ఉమ్మడి రేడియోలు, పుస్తకాలు, పత్రికలు, సమాచార కేంద్రాలను నెలకొల్పడం, మొదలైన అంశాలతో కూడిన కార్యక్రమాలు సేకరించి తయారు చేశారు. ఈ సమాచారకేంద్రాలు అభివృద్ధి మండలులు కేంద్రాలలోనూ జిల్లా కేంద్రాలలోనూ ఏర్పాటు చేస్తారు. 1000 కి పైగా జనాభా గల ప్రతి గ్రామంలో ఒక రేడియో ఉండేట్టుగా, 72,000 గ్రామాలలో ఉమ్మడి రేడియోలు ఏర్పాటు చేస్తారు.

సుదూర ప్రాంతాలకు, చిన్న చిన్న వార్తా పత్రికలకు కూడా తక్షణమే, సమాచారం అందజేయడానికి వీలుగా ఇంగ్లీషులోను, హిందీలోను, అనేక టెలిప్రింటరు సర్కూట్లు ఏర్పాటు చేస్తున్నారు.

ఇంగ్లీషులోను, హిందీలోను, వివిధ ప్రాంతీయ భాషలలోను ప్రణాళికకు సంబంధించిన ప్రచార పారస్పర్యతం విరివిగా తయారుచేస్తారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం లక్షణాలను జిల్లాలోని ప్రజలందరికీ విశదీకరించి ప్రజలకు తమ కర్తవ్యాన్ని బోధించే నిమిత్తం యోజన అనే ఒక కొత్త పత్రికను ప్రారంభించి బహుళ ప్రచారంలోకి తేవాలని సంకల్పం.

(ద్వితీయ పంచవర్ష ప్రణాళికనుంచి.)

బెజవాడ రైల్వే మండలం

విజయవాడ, మే 16: నేటినుంచి రైల్వేశాఖలో డివిజనల్ పద్ధతి ప్రవేశపెట్టారు. ఇంతవరకు జిల్లా, ప్రాంతీయ పద్ధతులు ఆచరణలో వుండేవి.

బెజవాడ డివిజన్‌కు దక్షిణరైల్వే జనరల్ మేనేజరు శ్రీ టి. ఎ. జోసెఫ్ నేడు ప్రారంభం చేస్తూ యీ డివిజన్ క్రింద చేర అన్ని ప్రాంతాల రైల్వే పరిపాలనా సమస్యలను యీ కార్యాలయం నిర్వహిస్తుందని చెప్పారు. డివిజనల్ సూపరింటెండెంటు యిక పరాసరి జనరల్ మేనేజరుతోనే పుత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారని, ప్రజల సౌకర్యాలు, ఫిర్యాదుల విషయంలో యీ ప్రాంతానికి సంబంధించినంత వరకు జనరల్ మేనేజరు బాధ్యతలను డివిజనల్ సూపరింటెండెంటు కలిగి వుంటారని తెలిపారు.

శ్రీ యం. యస్. మూర్తి (డివిజనల్ సూపరింటెండెంటు) వందన మర్పించారు.

కాశ్మీర్ భారతదేశ అంతర్భాగమే

1వ పేజి 2వ కాలం తరువాయి

సిందదగిన విషయమనీ అయన అన్నారు.

రెండు రోజులు ఉండడానికి యీ రోజు ఉదయం శ్రీకృష్ణ మీనన్ వచ్చారు. కాశ్మీరు ప్రధాని బక్షీగులాం మహమ్మద్, మంత్రివర్గ సభ్యులు- ఆయనకు స్వాగతం యిచ్చారు. కాశ్మీరు వ్యవహారాల కార్యదర్శి శ్రీ విష్ణుసహాయ్ కూడ కృష్ణమీనన్‌తో వచ్చారు.

కాశ్మీర్ సమస్యను తిరిగి భద్రతా మండలికి నివేదిస్తానన్న పాకిస్థాన్ ప్రకటనను గురించి, అడిగిన ప్రశ్నకు కొన్ని పత్రికల వార్తలు తప్ప యితర సమాచారమేమీ తమకు తెలియదని ఆయన అన్నారు.

ఇతర యాత్రికుల మాదిరిగానే తాను కాశ్మీరును చూడడానికి వచ్చానని ఆయన అన్నారు.

చీనాకు అరబ్ రాజ్యాలగుర్తింపు

ఈజిప్టు ప్రయత్నం

ఫ్రాన్స్‌పై చర్యలకు ఆలోచన

కైరో, మే 17: చీనా కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అరబ్ రాజ్యాలన్నీ గుర్తించాలని అరబ్ రాజ్య సమితి రాజకీయ సంఘంలో ఈజిప్టు ప్రతిపాదిస్తుందని ఇక్కడివారు తెలియచేస్తున్నారు. ఈ రాజకీయ సంఘం డమాస్కస్‌లో సమావేశమౌతోంది.

త్వరలోనే సిరియా, సౌదీ అరేబియా, యెమెన్ కూడా చీనా కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తింద గలవని తెలుస్తోంది.

ఈజిప్టు పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించిందని తెలియగానే, చీనా జాతీయ ప్రభుత్వం (ఫార్మోజా) ఈజిప్టుతో రాయబార సంబంధాలు తెగతెంపులు చేసుకొంది.

పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించినట్లు ఈజిప్టు చేసిన ప్రకటన పాశ్చాత్య వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఇటీవల ప్రధాని శ్రీ నజీబ్ హెచ్చరించిన ప్రకారం ప్రాంచి ప్రభుత్వంపై కొన్ని చర్యలు తీసుకోగలదని పాశ్చాత్య వర్గాలు అప్పుడే ఊహలు ఆరంభించారు.

ఇజ్రాయిల్‌కు ఫ్రాన్స్ అమ్ముతున్న విమానాలు ఉత్తర ఆఫ్రికాకు కూటం పర్యవేక్షణలో నిర్మించినవి. అందువల్ల ఈ జెట్ విమానాల అమ్మకానికి ఈజిప్టు పాశ్చాత్య రాజ్య వర్గాన్ని ముఖ్యంగా అమెరికాను నిందిస్తోంది.

ఉత్తరాఫ్రికా దారుణ యుద్ధం సాగిస్తున్న ఫ్రాన్స్‌పై అరబ్ రాజ్యాలు రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా ఆంక్షలు విధించాలనే ఉద్దేశంతో అరబ్ రాజ్య సమితి రెండుమాసాల క్రిందట నియమించిన సంఘం సమర్పించిన నివేదికను ఇప్పుడు డమాస్కస్‌లో అరబ్ రాజ్య సమితి రాజకీయ సంఘం చర్చిస్తుంది.

ఇజ్రాయిల్ పట్ల పాశ్చాత్య రాజ్యాలు ఇటీవల అవలంబించిన స్నేహభావం మూలంగా ఈజిప్టు పాశ్చాత్యరాజ్యాలకు దూరమై, కమ్యూనిస్టు రాజ్యాలకు సన్నిహితమౌతోంది.

ఈ పరిస్థితులలో సమితి కార్యదర్శి సాధించిన శాంతి సంరక్షణ ఏర్పాటు అంతా భగ్నమైపోతుందని పాశ్చాత్య వర్గాలు భయపడుతున్నాయి.

సమితి చర్యలను రష్యా ఆమోదిస్తుంది

బల్గేరియాలో శాంతి సంరక్షణకు విశ్వరాజ్య సమితి ఏ చర్యలు తీసుకోవాలని నిర్ణయించినా, రష్యా ఆమోదిస్తుందంటూ, రష్యా ప్రతినిధి కైరోలోని రాయబారి ఈజిప్టు. ప్రధాన మంత్రిని ఇవాళ కలుసుకుని విశదీకరించారు.

ఈజిప్టుతో వ్యాపారం చెయ్యాలనే ఉద్దేశంతో తూర్పు జర్మనీ వ్యాపార ప్రతినిధివర్గం కైరోవచ్చారు. అయితే తూర్పుజర్మనీ ప్రభుత్వాన్ని గుర్తించే ఆలోచన ఈజిప్టుకి లేదట.

"సైన్యం తగ్గించింది ముందు మేమే

బ్రిటిష్ ప్రధాని ప్రకటన

లండన్, మే 17: రష్యా సైనిక బలాన్ని తగ్గించు కుంటున్నందుకు, బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్ హర్షం ప్రకటిస్తూ, రష్యా నిర్ణయం మూలంగా బ్రిటన్ సైనిక, ఆయుధ కార్యక్రమంలో మార్పులేమీ చెయ్యబోదని స్పష్టపరిచారు.

అసలు అన్ని దేశాలకంటే బ్రిటన్ ముందుగా సైన్యం తగ్గించుకుందన్నారు. ఈ విధంగా ఎవరికివారు సైన్యాలు తగ్గించుకోడం అలవాటు చేసుకోడం తమ కేమీ ఆక్షేపణ ఉండదన్నారు.

కామన్సుసభలో కార్మికపక్ష సభ్యుల ప్రశ్నలకు జవాబిస్తూ ప్రధాని పైవిధంగా వివరించారు.

సర్వదేశాలూ సైనిక ఆయుధబలాలను పరిమితం చేసుకునే విధంగా ఒక సంధి చేసుకోడానికి రష్యా, అమెరికా, బ్రిటన్ ఫ్రాన్సుల సమావేశం జరపాలనే సూచనకు ప్రధాని నిరాకరించారు.

నిరాయుధీకరణకి సమితి నియమించిన సంఘం త్వరలోనే ఉపసంఘ నివేదికను పరిశీలిస్తుందనీ, సమితి సంఘ కృషి చాలుననీ చెప్పారు.

ఉపసంఘం ఇటీవల లండన్‌లో చర్చలుజరిపి నివేదిక పంపింది.

బొంబాయి మార్కెట్

బొంబాయి, మే 18:

నెండి	177-4-0
బంగారం	104-11-0
వరను	66-8-0
వేరుశెనగ విత్తులు	86-4-0
అవిశె విత్తులు	33-8-0
అవిశె నూనె	20-8-0
ఆముదం విత్తులు	80-6-0
వేరుశెనగ నూనె	19-4-0
సైగర్ విత్తులు	28-8-0

ధాన్యం నిలవల పేర బ్యాంకులు ఇచ్చే అప్పులు

తగ్గించి వేయాలని ఉత్తర్వు:

ధరలు తగ్గటానికి మార్గం

బొంబాయి, మే 17: బ్యాంకులు, ధాన్యం, బియ్యపు నిలవలమీద యిస్తున్న ఋణాల పరిమాణాన్ని తగ్గించవలసిందిగా రిజర్వుబ్యాంకు ఉత్తరువు చేసింది.

ఇటీవల 'విపరీతంగా పెరిగిపోయిన' ధాన్యం, బియ్యం ధరలను అదుపులో ఉంచటానికి రిజర్వుబ్యాంకు యీ చర్య తీసుకున్నది.

ఈ ఉత్తరువులో యిలా ఉన్నది: బ్యాంకులు సమర్పించిన లెక్కలను పరిశీలిస్తే ధాన్యం, బియ్యం, నిలవల మీద అవి యిస్తున్న ఋణాలు మితిమీరిపోతున్నాయి యని స్పష్టం అవుతుంది. గత సంవత్సరం మార్చి ఆఖరున యీ ఋణాలు రూ 1164 లక్షలు ఉండగా యీయేడు మార్చి అంతానికి యిది రూ 2462 లక్షలకు పెరిగాయి.

"గడచిన సంవత్సరంకంటే యీ సంవత్సరం బియ్యం ఉత్పత్తి కొంచెం అధికంగా ఉన్నప్పటికీ ధరలుమాత్రం బాగా పైకిపోయాయి. ఇటీవల మూడ్నాలుగేటి ధరలు యింతగా పెరగటానికి బ్యాంకులు యిచ్చిన ఋణాలే ప్రధాన కారణం. బ్యాంకులు అతిగా యిస్తున్న యీ ఋణాలను తగ్గించివేయాలి."

ఈ ఉత్తరువులు అందిన తరువాత బ్యాంకులు పరిశ్రమల పరిపతి హద్దును మంజూరు చేయరాదు. ధాన్యం, బియ్యంమీద యిచ్చే ఋణాలు రూ. 50 వేలకు మించరాదు.

బ్యాంకులు తనఖా పెట్టుకున్న పరుకుల నిలువలలో పదవవంతుకు తక్కువ కాకుండా (పదిశాతం) ప్రస్తుతహద్దును, విస్తృతం చేయాలనికూడా రిజర్వు బ్యాంకు తెలియజేసింది. ఈ అంశాన్ని వివరిస్తూ రిజర్వుబ్యాంకు సరుకు నిలువ మీద ప్రస్తుతహద్దు 22 శాతం అవుతే, నూతన నిబంధనప్రకారం యీ మొత్తం హద్దుకు 10 శాతం చేర్చి 88 శాతం ఉంచేటట్లు దూడాలని వివరించింది.

ఈ విషయంలో బ్యాంకులు తీసుకున్న చర్యలను రిజర్వుబ్యాంకుకు సమర్పించే పత్రి నివేదికలలో తెలియజేయాలి.

ముడి పొగాకుపై కొనుగోలుపన్ను

చెల్లదనే దావా విచారణ

గుంటూరు, మే 16: ముడి పొగాకుపై కొనుగోలుపన్ను విధించడానికి అధికారమిచ్చే 1955 వ సంవత్సరపు ఆంధ్రచట్టం (మద్రాసు అమ్మకపు పన్ను చట్టసవరణ.) దొరపొగాకు, బాటుపొగాకు కొనుగోలు దారులమధ్య భేదం కన్పిస్తోందని యీ చట్టం చెల్లదని శ్రీ గోరంట్ల బుచ్చయ్య అనే పొగాకువ్యాపారి మరిద్దరు రాష్ట్ర ప్రభుత్వంపై దాఖలుచేసిన రిట్ దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ యస్. డి. కృష్ణారావు ప్రవేశ పెట్టుకున్నారు.

వీరు ముగ్గురు కలసి గోరంట్ల వీరరాఘవయ్య సన్స్ అనే పేరుతో అనుమతి సంపాదించి ఒకసంస్థ ఏర్పాటు చేసుకుని దొరపొగాకు వ్యాపారాన్ని గత ఐదేళ్లుగా సాగిస్తున్నారు. బాటుపొగాకుపై కొనుగోలుపన్ను రూపాయికి 7½ దమ్మిడీలు (మొత్తం అమ్మకంపై) చొప్పున విధించడానికి చట్టం అధికారమిస్తున్నది. కాని దొరపొగాకుకి బాటుపొగాకుకి యిది భేదం చూపెడుతున్నందున రాజ్యాంగంలోని 14 వ సూత్రానికిది విరుద్ధమని దరఖాస్తుదారుని వాదన. దొరపొగాకు మనవో తతిమా సరుకులతో వ్యాపారం చేసేవారు రూపాయికి 8 దమ్మిడీలు మాత్రమే మద్రాసు అమ్మకం చట్టం ప్రకారం చెల్లించవలసి వుండగా, తాము 7½ దమ్మిడీలు చెల్లించాల్సి వస్తున్నదని వీరు దరఖాస్తులో పేర్కొన్నారు.

ఈ ఏడాది యీ సంస్థ రు. 2½ లక్షల విలువగల పొగాకు కొన్నది. ఒక లండన్ సంస్థనుంచి చేరుకూడా వచ్చింది. ఈ సందర్భంలో జనవరి నెల కొనుగోలు, అమ్మకం, వివరాలు తెలపమని బాపట్ల డిప్యూటీ కమ్మర్షియల్ టాక్స్ ఉద్యోగి కోరారు. ఈ పన్ను విధింపు తాత్కాలికంగా ఆపుజేయమని దరఖాస్తుదారు కోరారు.

న్యాయమూర్తి దరఖాస్తును స్వీకరించి ప్రతివాదికి ఆజ్ఞానిచ్చారు. శ్రీ అంకమ్మచౌదరి, శ్రీమతి పి. వెంకాయమ్మ దరఖాస్తుదారుని తరపున వాదించారు.

భారత దేశానికి బర్మా బియ్యం

ఢిల్లీలో చర్చల ప్రారంభం

న్యూఢిల్లీ, మే 17: బర్మానుంచి భారతదేశానికి బియ్యం దిగుమతి విషయమై ఉభయప్రభుత్వ ప్రతినిధులు రేపు చర్చలు ప్రారంభిస్తారు. ఇందు నిమిత్తం బర్మా ప్రభుత్వ వాణిజ్య శాఖామంత్రి శ్రీ రషీద్ నిన్నరాత్రి యిక్కడకు వచ్చారు.

బర్మానుండి ఎంతబియ్యం దిగుమతి అయ్యేదీ ఆ దేశ ధరలనుబట్టి ఉంటుందని తెలుస్తోంది. వరదలు, ఎద్దడి మొదలైన అత్యవసర పరిస్థితుల నెదుర్కొనడానికి పదిలక్షల టన్నుల బియ్యాన్ని నిలవచేసే నిమిత్తం యీ బియ్యాన్ని భారతదేశం దిగుమతి చేసికొంటోంది.

ఈ ఒడంబడికవల్ల ఏడాదికి 4 లక్షల టన్నుల వంతున 3 ఏళ్ళపాటు భారతదేశానికి బర్మా బియ్యం సంపుతుందనీ, త్వరలోనే ఢిల్లీలో యీ అంగీకారంపై సంతకాలు జరగగలవనీ తేదు కలకత్తా డడం విదూవాత్రయంలో శ్రీరషీద్ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

వచ్చేనెలలో మొదటి సారిగా బియ్యం దిగుమతి జరుగుతాయి.

ఈ క్రింది విషయాలను కూడా ఆయన తెలియజేశారు: బర్మాలో అధికంగా ఉన్న బియ్యంలో నూటికి 80 మొదలు 88 వంతుల వరకూ కమ్యూనిస్టుదేశాలైన రష్యా, చైనా, తూర్పు జర్మనీ, హంగరీ, చెకోస్లో వేకియా, పోలండ్, బల్గేరియా దేశాలకు ఎగుమతి జరుగుతాయి. ఇందుకు ప్రత్యామ్నాయంగా విద్యుత్పరికరాలు, సిమెంటు, భారీ యంత్రాలు బర్మా తెచ్చుకొంటుంది. బర్మానుండి జపాన్, శ్రీలంకలు కూడా బియ్యం కొంటాయి. పాకిస్తాన్‌కు పంపడానికి అమెరికా బర్మానుంచి పదివేల టన్నుల బియ్యాన్ని కొన్నది.

ఇప్పటికి బర్మాలో 20 లక్షల టన్నుల బియ్యం అధికంగా ఉంది.

అధికారాలను సరిగా వినియోగించలేదు

గుంటూరు పురపాలక సంఘానికి తాఖీదు

గుంటూరు, మే 18: చేయవలసిన పనులను సక్రమంగా చెయ్యలేదు కనుక, పన్నులను వసూలుచేసే సందర్భంలో నిష్కర్షగా కఠినంగా వ్యవహరించ వద్దని కమిషనరును కోరడం ద్వారా అధికారాలను అపసవ్యంగా వినియోగించింది కనుక సకాలంలో పరిపాలనా నివేదికను పంపించలేదు కనుక, ఒక సంవత్సరంపాటు ఎందుకు రద్దు చెయ్యరాదో సంజాయిషీ చెప్పమని కోరుతూ గుంటూరు పురపాలక సంఘానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేశారు.

పురపాలక సంఘంపై యీ ఆరోపణలు కూడా చేశారు: పన్నులు చెల్లించేవారు అప్పీలు చేసుకోగా పురపాలక సంఘం పన్నులను విపరీతంగా తగ్గించారు. పరిపాలనా నివేదికను సకాలంలో పంపించలేదు. ఈ అంశాన్ని సకాలంలో చర్చించకుండా చాలాసార్లు వాయిదా వేశారు. బడ్జెట్‌ను కూడా ఆలస్యం చేశారు. ప్రజలకు అవసరమైన విషయాలకు సంబంధించిన వ్యవహారాలను త్వరగా పరిష్కరించాల్సిన క్షేత్ర పురపాలక సంఘానికి ఉన్నట్టులేదు.

పైన వివరించిన కారణాలవల్ల ఒక సంవత్సరంపాటు గుంటూరు పురపాలక సంఘాన్ని రద్దుచేయడం అవసరమని ప్రభుత్వం భావించారు.

ఈ ఉత్తరువులు రాగానే యీ వ్యవహారాన్ని చర్చించి ప్రభుత్వానికి సంజాయిషీ పంపించేందుకు పురపాలక సంఘ సమావేశం ఈనెల 22 వ తేదీ ఉదయం ఎనిమిదిన్నరకు జరగాలని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ వెంకటస్వామి నిర్ణయించారు.

ఉత్తర కోస్తాలో బాగా జల్లులు

మద్రాసు, మే 18: ఆంధ్రదేశం ఉత్తరకోస్తాలో స్థానికంగా బాగా జల్లులు పడతాయి. ఎల్లుండి పువయం వరకు విశాఖ, శ్రీకాకుళం, కృష్ణా, ఉభయ గోదావరులలో పురుషులతో కూడిన జల్లులు పడతాయి. నెల్లూరు, గుంటూరుజిల్లాలలో కొద్దిచోట్ల కొద్దిగా జల్లులు పడతాయి.

కళింగపట్నం	94	85
గన్నవరం	— 111	87
కాకినాడ	— 111	88
బందరు	— 108	87
నెల్లూరు	— 107	85
నిడదవోలు	— 111	—
ఒంగోలు	— 109	85
రేంటచింతల	— 108	85
విశాఖపట్నం	— 102	87
అనంతపురం	— 101	81
మదనపల్లె	— 98	77
కడప	— 104	87
కర్నూలు	— 100	88
మదరాసు	— 108	84
బళ్లారి	— 99	79
హైదరాబాదు	— 100	88
ఢిల్లీ	— 105	—

మౌనాలు శిఖరారోహణ

జపానీయుల విజయం

ప్రపంచంలోకల్లా ఎత్తయిన మూడో శిఖరం

ఖాట్మండూ, మే 17: ప్రపంచంలోకల్లా ఎత్తయిన పర్వత శిఖరాలలో మూడవదైన మౌనాలు పర్వత శిఖరం పైకి (26,458 అడుగులు) మొట్టమొదటి వారిగా ఈనెల 9 వ తేదీని జపాన్ పర్వతారోహక వర్గంలో కొందరు యెక్కారు.

మౌనాలు పర్వతం హిమాలయ శ్రేణిలో ఉంది.

జపాన్ పర్వతారోహక వర్గానికి 62 సంవత్సరాల 'నాకీ' అనే అతడు నాయకుడు.

ఈ వర్గంలో కొందరు మే 9 వ తేదీని ఒకసారి, మరికొందరు మే 11 వ తేదీని రెండోసారి మౌనాలు పర్వత శిఖరం ఆరోహించినట్లు శ్రీ నాకీ నేపాల్ విదేశాంగ శాఖకు రేడియో ప్రసార యంత్రం ద్వారా సమాచారం పంపారు.

మౌనాలు పర్వత శిఖరారోహణకు కిందటి నాలుగేళ్ళలో జపాన్ ఆరోహణలు ప్రయత్నించడానికి ఇది మూడోసారి.

పన్నెండుమంది సభ్యులతో యీ జపాన్ పర్వతారోహక వర్గం ఖాట్మండూనుంచి మార్చి 11 వ తేదీని బయలుదేరింది. మార్చి 28 వ తేదీకి పామూ చేరు

చచ్చిబ్రతికిన శిశువు

ఒంగోలు, మే 16: నెలలు నెలల శిశువు పోయిందనుకుని భూమిలో పాతి పెట్టి అమ్మా నాన్నా వచ్చి చూడగా శిశువు బ్రతికి ఉన్న సంఘటన ఒకటి ఇక్కడ జరిగింది.

రెండు నెలల వయసుగల 11 వ తేదీన తుదిశ్వాసం విడిచింది. అవాటి పాయంకాలమే పాతిపెట్టారు.

ఆ తల్లిగారి నిద్రలో ఆపిల్లల్ని ఇంకా బ్రతికే ఉన్నదని తల్లికి ఎవరో చెప్పారట. ఆ విషయం పోయినదని వెంటనే పట్టుకుని శ్మశానవాటికకు వెళ్లి ఆ శిశువును బయటికి తీసి చూడగా శిశువు బ్రతికి ఉన్నది. శ్మశానవాటికకు సమీపంలోనే ఒక పూరింట్లో శిశువు ఉన్నది. తల్లి ప్రక్కనే ఉన్నది. శిశువు పాలు తాగుతున్నది. బాగానే ఉంది.

పారిశుద్ధ్యశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. అంజనేయులు వేటి ఉదయం ఆ శిశువును పరిశీలించి గుండెలు ఆడుతున్నవన్నారు. ప్రజలుతండోపతండాలుగా అక్కడికి వెళ్ళి చూచి వస్తున్నారు.



ఇండియా సిరమిక్స్ లిమిటెడ్
ఆంధ్రలోనెల్ల పెద్దదిగానిఫ్యాక్టరీ
హెడ్ఆఫీసు
863 ఎన్. పి. జోన్‌రోడ్
మద్రాసు 1 ఫోన్ : 8195
ఫ్యాక్టరీ: నెల్లూరు (ఫోన్: 18)
ఇష్టపటి తయారుచేయుటకు కావలసిన
* ఆసిడ్ మూలాలు, పూరగాయల జాడీలు, సింగాణి పాత్రలు మొదలైనవి.
విజయవాడ, విశాఖపట్టణం, రాజమండ్రి, నెల్లూరులలో డిపోలు గలవు. వ్యాపార భోగట్టాలకు గుంటూరు, కృష్ణాజిల్లాలకు ఏజెంటు: కొత్తపాలెం వెంకట సుబ్బారావు, జాడీల వ్యాపారం, గుంటూరు వారికిగాని, నెల్లూరునందు ఫ్యాక్టరీకిగాని వ్రాయవలెను.



ముద్రణ సౌలభ్యం ఎబంగ్లు దాదా & కంపెనీ, పాండ్రు రోడ్, మద్రాసు-8.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St. Madras-1, Editor S. Sambhu Prasad

'సంప్రదింపులు' అనటమూ తప్పే

పోర్చుగల్‌లో 90 మంది నిర్బంధం

లొంబాయి, మే 17: గోవా మనుష్య పరిష్కారసమితిలో భారత ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగించవలసిందని పోర్చుగల్‌లోని కొందరు యువతీ యువకులు ప్రభుత్వాన్ని కోరగా ప్రభుత్వంవారిని నిర్బంధించింది.

వీరు ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకూ సుమారు 90 మంది యువతీ యువకులను నిర్బంధించారు.

లొంబాయిలోని గోవా ప్రజల పక్షం అందజేసిన సమాచారాన్ని బట్టి వారిలో 60 మంది విడుదల అయ్యారు. మిగిలిన 30 మందిని విచారణచేస్తారట. విచారణ సైనిక న్యాయస్థానాలలో జరుగుతుంది. ఆరుగురు గాయకులనింకా నిర్బంధ శిబిరాలలోనే ఉంచారు. వీరందరూ పోర్చుగల్‌లోని యువజనోద్యమ సంఘ సభ్యులు. ఈ గాయకుల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నది. ముఖ్యంగా శ్రీ టెక్సార్ మార్టిన్‌లియోనార్డో పరిస్థితి చాలప్రమాదంగాఉన్నది.

అడ్డాలు లేని కిటికీలు ఒక భూగర్భ యేకాంత కారాగారంలో ఈయనను ఉంచారు. దగ్గుపుళ్ళపటానికిగాని, వ్రాసుకోవటానికిగాని యేలాంటి సదుపాయాన్ని కలగజేయకుండా, ప్రశ్నలతోను కొరడాదెబ్బలతోను హింసిస్తున్నారు. ఈ యువకుడు ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధిగ్రస్తుడని తెలిసి పోలీసులు ఈవిధంగా చేస్తున్నారట.

ఇప్పుడాయన క్షయతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వారానికొక సారి తల్లినితిప్ప మరింకెవరిని చూడకుండాచేశారు.

ట్యునీషియా, మొరాకోల గుర్తింపు

జకార్తా, మే 16: ట్యునీషియా, మొరాకో ప్రభుత్వాలను గుర్తించాలని ఇండోనీషియా ప్రభుత్వం నిర్ణయించిందని ఇండోనీషియా విదేశాంగ మంత్రి ట్యునీషియా, మొరాకో విదేశాంగ మంత్రులకు సమాచారం పంపారు.

అట్లాంటిక్ కూటంలో రష్యాకు స్థానం

చర్చిల్ చెప్పినది ఇప్పటి మాట కాదు

బాన్, మే 16: ఉత్తర అట్లాంటిక్ రాజ్యకూటం లక్ష్యమైన యూరప్ భద్రతావ్యవస్థలో రష్యాకి కూడా స్థానం ఉండాలంటూ బ్రిటిష్ పూర్వ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ ఇటీవల ఆలెన్‌లో చేసిన సూచన ఇప్పటిమాట కాదని, ఎప్పుడో చాలకాలం తర్వాత అలా రష్యాకి స్థానం లభించాలని వాదం కోసం మాత్రమే చెప్పారనీ పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు డా॥ అడినోవర్ వివరీకరించారు. శ్రీ చర్చిల్ తమతో ప్రసంగిస్తూ అలా వివరించినట్లు శ్రీ అడినోవర్ చెప్తున్నారు.

ఫ్రాన్సులో గర్భస్రావాలు

సమితికార్యాలయం, మే 17: విశ్వరాజ్య సమితి ఆధ్వర్యాన ఫ్రాంచి జనాభా పరిశోధన శాఖ సేకరించిన లెక్కల ననుసరించి ఫ్రాన్సులో మామూలు పుట్టుకల కంటే గర్భస్రావాలే ఎక్కువని తేలింది.

వివిధదేశాలలో వివాహాలపైన, విడాకులపైన, గర్భనిరోధక మార్గాలపైన, గర్భస్రావాలపైన ఉన్న చట్టాలని ఈ ప్రకటన పేర్కొన్నది. గర్భస్రావాలను గమనించుటాన్ని అమెరికా ప్రభుత్వం నిషేధిస్తున్నప్పటికీ సంవత్సరానికి సుమారు 7 లక్షల నుండి 20 లక్షల గర్భస్రావాలు అమెరికాలో జరుగుతున్నాయని ఈప్రకటనలో వున్నది.

6 విమానాశ్రయాలు ఈజిప్ట్ స్వాధీనం

నికోషియా, మే 17: సూయజ్ కాలువ ప్రాంతంలో ఆరు ఆధునిక విమానాశ్రయాలను బ్రిటిష్ వైమానిక దళం ఖాళీచేసి ఈజిప్టుకు అప్పగించి వెళ్ళిపోయిందని అధికారరీత్యా ప్రకటన వెలువడింది.

బ్రిటిష్ ఈజిప్టుల మధ్య ఒప్పందం ప్రకారం ఖాళీ చెయ్యడానికి ఇంకా నెలవ్యవధి ఉండగానే బ్రిటీషువారలు ఖాళీ చేశాయి.

అయితే ఈ ప్రాంతంలో ఒక విమానాశ్రయం లోగూ, ఒక సరస్సులోను బ్రిటిషు దళానికి చెందిన విమానాలు ప్రయాణం మధ్యలో దిగడానికి వీలు వుంటుంది.

వాషింగ్టన్, మే 16: అమెరికా ప్రజా ప్రతినిధుల సభలోని విదేశవ్యవహారాల సంఘం, యుగోస్లావి యూరు ఆర్థిక సహాయం చేయటానికని విదేశ శాఖ ప్రభుత్వం అడిగిన 5 కోట్ల డాలర్లలో సగాన్ని మాత్రమే మే ఇవ్వటానికి నిర్ణయించింది.

వాషింగ్టన్ వంటి స్వాతంత్ర్య వీరుడు

డా॥ సోకర్నో కు అమెరికన్ల ప్రశంస

వాషింగ్టన్, మే 16: "మన జార్జి వాషింగ్టన్‌వంటివారు డా॥ సోకర్నో తమ ప్రజలకు స్వాతంత్ర్యం సాధించి పెట్టిన వీరుడు" అంటూ ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ సోకర్నోకి అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ ప్రశంసా పూర్వకంగా స్వాగతమిచ్చారు.

డా॥ సోకర్నో అమెరికా ప్రభుత్వం ఆహ్వానంపై ఇవాళే వచ్చారు.

తమ అమెరికా సందర్శనంవల్ల అమెరికా ఇండోనీషియాల మధ్య సామరస్యం ఏర్పడగలదని ఆశిస్తున్నట్లు డా॥ సోకర్నో ప్రకటించారు.

డా॥ సోకర్నోకి వాషింగ్టన్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ నిక్సన్, విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డలెస్, సైనికాధిపతి సంఘ అధ్యక్షుడు ఎడ్మిరల్ ఆర్థర్ రాడ్‌ఫర్డ్ స్వాగతమిచ్చారు.

"అమెరికా విషయం—అంటే అది ఒక ప్రత్యేక దేశం, ప్రత్యేక జాతి, ప్రత్యేక ప్రజ అనే ఉద్దేశంతో కాదు, అదొక మనోభావంగా, అదొక భావానికి కేంద్రస్థానంగా పరిగణించి తెలుసుకోడానికి వచ్చాను" అని డా॥ సోకర్నో ఈ సందర్భంలో చెప్పారు.

అమెరికా అధ్యక్షుని నివాసభవనంలో (వైట్ హౌస్) విందుకి డా॥ సోకర్నో దంపతులు హాజరైనారు.

సైనికులు నిలబడ్డారు. దారిలో ఉత్సాహపూర్వకంగా వందనసన్మానం స్వీకరించారు.

డా॥ సోకర్నోకి అఖండస్వాగతం ఇవ్వాలని అమెరికా విదేశాంగశాఖ విశేషకృషి చేసింది.

సామాన్యంగా ప్రభుత్వం అతిథ్యం పైనవచ్చే అతిథులకు వాషింగ్టన్, న్యూయార్కు నగరాలలో ఉన్నంతవరకే అధికారపరోదాతో ఆతిథ్యమిస్తారు. ఇతర ప్రాంతాలలో అది ఉండదు. కాని డా॥ సోకర్నోకి మాత్రం ఎక్కడికి వెళ్లినా అధికారపరోదాలో ఆతిథ్యం ఇచ్చే ఏర్పాటు చేశారు.

ఆతిథ్యంలో రష్యాతో పోటీ

సోవియట్ యూనియన్ పశ్చిమ ఆసియా దేశాల ప్రభుత్వ వాయకులకు ఇస్తున్న ఆతిథ్య సన్మానాలతో అమెరికా ఇప్పుడు పోటీ పడుతోందని 'న్యూయార్కు టైమ్స్' విశేషరీతి వ్యాఖ్యానించారు.

స్వతంత్ర విదేశాంగ విధానాల పనుపరిస్తున్న ఆసియా దేశాలపట్ల అమెరికా కొత్తగా అవలంబించే వైఖరికి డా॥ సోకర్నో సన్మానం తార్కాణం అని కొందరంటున్నారు. తటస్థ ఆసియా దేశాలతో మైత్రి నెరపాలనే అమెరికా కొత్త ఆకాంక్షకు ఇది నిదర్శనం అన్నారు.

సమితిలో జపాన్ సభ్యత్వం

ఒక షరతుపై రష్యా ఒప్పుదల

టోకియో, మే 16: రష్యాతో జపాన్ రాయబార వ్యవహారాలు స్థాపించడానికి జపాన్ ఒప్పుకు నే షరతుపైన, విశ్వరాజ్య సమితిలో జపాన్ సభ్యత్వ ప్రతిపాదనను బలపరచగలరని రష్యన్ ప్రధాని బుల్గానిచ్చి పట్లు మాస్కోలోని ఒక జపాన్ వార్తా సంస్థ విలేఖరి తెలుపుతున్నాడు.

చేపల పరిశ్రమ సందర్భంలో జపాన్ రష్యా ప్రతినిధుల మధ్య సాగిన రాయబారాల సందర్భంలో శ్రీ బుల్గానిన్ జపాన్ ప్రతినిధులకు ఇలా వాగ్దానం చేశారట.

పశ్చిమ జర్మనీ మాదిరే శాంతిసంధి కోసం నిరీక్షించకుండా ముందే రాయబార బాంధవ్యాలు స్థాపించుకోవచ్చని శ్రీ బుల్గానిన్ ప్రతిపాదించారట.

జపాన్ రష్యాలమధ్య శాంతిసంధి కోసం తిరిగి జాలై నెలాఖరులోగా సంప్రదింపులు సాగించాలని నిన్న రష్యా జపాన్‌లు ఒప్పుదలకు వచ్చాయి. ఎక్కడ ఆ సంప్రదింపులు జరుపుతారో ఇంకా నిర్ణయంకాలేదు.

(లండన్‌లో శాంతిసంధి పనులోపనలు మూర్చిలో నిల్చిపోయాయి.)

రష్యా ప్రధాని బుల్గానిన్ గురించి అధికారరీత్యా ఇంకా ఏ సమాచారం తెలియరాలేదు.

హనుమంతరావుగారి కుమారుని ఉపనయనం

కర్నూలు, మే 17: శ్రీ మాడపాటి హనుమంతరావు తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిన తమ కుమారుడు చిరంజీవి సుకుమార్‌కు గత ఆదివారం ఉపనయన మహోత్సవం జరిపించారు. శ్రీయుతులు రెవిన్యూ మంత్రి దండ్రపాటి, హైదరాబాదు రెవిన్యూ మంత్రి రంగారెడ్డి, ఆంధ్ర హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మునికన్నయ్య నాయుడు ప్రభృతులు పటువును ఆశీర్వదించారు.

కర్నూలు, మే 17: ప్రిన్సిపల్ సెషన్సు న్యాయమూర్తులు లేవన్నకు సెషన్సు దావాలను అర్జెంటుగా డిస్పోజ్ చేసేటట్లు న్యాయమూర్తులు విచారించాలని గవర్నరు ఆదేశించారు.

ఆహార సౌకర్యాలను వృద్ధి చేసే సంకల్పం

పాలు, కూరగాయలు, చేపలు మొదలైనవి ఎక్కువగా ఉత్పత్తి

న్యూఢిల్లీ, మే 16: రెండో పంచవర్ష ప్రణాళికలో ఉత్పత్తి ఆయ్యే ఆహారధాన్యాల అధిక్యంవల్ల దేశంలో సగటున మనిషికి ఇప్పటికన్నా నూటికి 18.8 వంతులు అధికం ఆహారం లభించి శరీరానికి 2450 కేలరీల ఉష్ణాన్ని ఇస్తుంది అని అంచనా వేస్తున్నారు. ఇప్పుడు మనం తినే ఆహారంలో 2200 కేలరీల ఉష్ణమాత్రమే ఉత్పత్తి అవుతున్నది.

రెండో ప్రణాళికలో ఆహార ధాన్యాలు 100 లక్షలటన్నులు ఇప్పటికన్నా అధికంగా పండుతాయి. ఇందులో బియ్యం 40 లక్షల టన్నులు, గోధుమలు 20 లేక 80 లక్షలటన్నులు, ఇతర ధాన్యాలు 20 లేక 80 లక్షల టన్నులు, ఇట్లా అధికంగా పండుతాయి. పప్పుధాన్యాలు 10 లేక 15 లక్షల టన్నులు అధికంగా పండవచ్చునని అంచనాలు వేస్తున్నారు.

ఈ రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో 210 లక్షల ఎకరాల కొత్త భూమి సాగులోకివస్తుంది. ఇందులో 120 లక్షల ఎకరాలు పెద్ద, చిన్న ప్రాజెక్టులక్రింద, 90 లక్షల ఎకరాలు మెవరు నీటి పారుదలలవల్ల సాగులోకి వస్తాయి. ఇదిగాక ఇంకో 15 లక్షల ఎకరాలను అదనంగా సాగులోకి తీసుకురావాలని, మరో 20 లక్షల ఎకరాలలో భూమి అభివృద్ధిపనులు కొనసాగించాలని ఆశిస్తున్నారు.

ప్రస్తుతం దేశంలో 5 లక్షలఎకరాలలో పళ్ళతోటలు వున్నాయి. వీటికి పుష్టిని చేకూర్చడానికి మరో 2 లక్షల ఎకరాలలో పళ్ళతోటలు వెయ్యడానికి సంకల్పించారు. పట్టణాల పరిసరాలలో కూరల తోటలను పెంపొందించడానికి గూడా తగుప్రోత్సాహం ఇస్తారు. అందుకు విత్తులను సిద్ధంచేసే కేంద్రాలను, పంపిణీచేసే కార్యాలయాలను దేశం అంతటా నెలకొల్పుతారు.

రెండో పంచవర్ష ప్రణాళికకాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యాలు ఈ విధంగా నిర్ణయించారు.

పనుపు	1955–56 లో ఉత్పత్తి	అంచిస్తున్న ఆదనపు పంట	1960–61 నాటికి పంట
	(లెక్క	లక్షల	టన్నులలో)
(1) ఆహారధాన్యాలు	690	100	760
(2) నూనెగింజలు	55	15	70
(3) చెరుకు (బెల్లం)	58	13	71
	(లెక్క	లక్షల	బేళ్లు)
(4) ప్రత్తి	42	13	55
(5) జనుము	40	10	50
	(లెక్క	లక్షల	టన్నులు)
(6) కొబ్బరి (నూనె)	1 లక్ష 80 వేలు	80 వేలు	2 లక్షల 10 వేలు
(7) పుగాకు	3 లక్షల 50 వేలు		2 లక్షల 50 వేలు
	(లెక్క	లక్షల	మణుగులలో)
(8) పక్కలు	22	5	27
(9) లక్క	12	4	16
	(లెక్క	వేల	టన్నులలో)
(10) మిరియాలు	26	6	32
(11) లేడిపప్పు	60	20	80
	(లెక్క	లక్షల	పౌనులు)
(12) తేయాకు	6440	560	7000

పశుసంపద

పశుసంపదను అభివృద్ధిచెయ్యడానికి 1258 కీలక గ్రామాలను సిద్ధంచేస్తారు. 245 కృత్రిమ గర్భధాన కేంద్రాలను 24 కొత్త విస్తరణ కేంద్రాలను నెలకొల్పుతారు. పశువుల ఆరోగ్యం విషయం జాగ్రత్తవహించేందుకు 1900 పశువైద్యశాలలను స్థాపిస్తారు. దేశంలో వచ్చే పది పన్నెండు ఏండ్లలోను మనిషికి 15 ఔన్సుల చొప్పున పాలులభించేందుకు గాను ఈ ప్రణాళికకాలంలో పట్టణాలలో కొత్త పాల పరఫరా పథకాలను, 12 కాలు 4 వున్నాయి. 1 నుంచి 5 కోట్ల మధ్యని 18 వున్నాయి. ఒక కోటిలోపు ఖర్చు ఆయ్యే పథకాలు 12 వున్నాయి.

ఈ 5 ఏళ్ళలోనూ 18 వేల చిన్న పట్టణాలకు, గ్రామాలకు విద్యుత్ సౌకర్యాలను సమకూరుస్తారు. ఇందు నిమిత్తం 75 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇట్లా విద్యుద్వ్యవస్థలు చేసే 10600 పట్టణాల్లోను, గ్రామాల్లోను 8600 గ్రామాలు 5 వేలలోపు జనాభా కల్గిన గ్రామాలను గూడా చేర్చారు.

నేరాలు చేసేవారి సంస్కరణ

కాశీలో గోష్ఠి

కాశీ, మే 16: నేరస్తుల సంస్కరణ విషయాన్ని చర్చించటానికి అంతర్జాతీయ సదస్సు ఒకటి ఈ నెల 19 తేదీ ఇక్కడ ప్రారంభమవుతోంది. రైల్వే మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభోపన్యాసమిస్తారు. ఫిలిప్పైన్సు కారాగార శాఖాధికారి శ్రీ అల్ఫ్రెడో బుస్యే అధ్యక్షోపన్యాసం ఇస్తారు. శాస్త్రవిషయాలను చర్చించే సమావేశం 20వ తేదీ నుంచీ ప్రారంభమవుతుంది. సదస్సు 4 విభాగాలుగా పనిచేస్తుంది. ఒకటి సంస్కరణ విషయాలను, మరొకటి అపరాధులపట్ల తీసికొనవలసిన శ్రద్ధ వారి పునరుద్ధరణను, వేరొకటి సంస్కార శాలల్లోను దండనా పద్ధతులలోను మన సత్త్వ శాస్త్రరీత్యా రావలసిన మార్పులను చర్చిస్తాయి.

ఈ సందర్భంలో బాల నేరస్తులకు సంబంధించిన చట్టం అనులుకు ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద ప్రారంభోత్సవం చేస్తారు.

రక్షణశాఖ మంత్రి శ్రీ కైలాస్ నాథ్ కట్జు 26 తేదీ వారణాసి వచ్చి బుద్ధదేవుని 2500 వ జయంతి వాడుక ఉపన్యసిస్తారు.

బీహార్ ప్రాంతాల మార్పుకు రాష్ట్ర ప్రభుత్వ వైముఖ్యం

పాట్నా, మే 17: బీహార్ రాష్ట్రంలోని ఏ ప్రాంతాలను కాని పశ్చిమ బెంగాల్‌కు ఒప్పగించడం బీహార్ ప్రభుత్వానికి సమ్మతంకాదని బీహార్ శాసనసభలో ఒక ప్రశ్నకు రెవిన్యూ మంత్రి శ్రీ కృష్ణవల్లభ సహాయ్ జవాబు చెప్పారు. కేంద్రప్రభుత్వం వైఖరివల్ల రాష్ట్రప్రభుత్వం చిక్కులో పడిందన్నారు.

ప్రజల అభీష్టంలేనిది మార్పులు చెయ్యకూడదనే సిద్ధాంతాన్ని భారత ప్రభుత్వంఅనాదిగా పాటిస్తే, ప్రజాభిప్రాయం తెలుసుకోడానికి పెద్ద కష్టం ఉండదన్నారు.

యోజన

న్యూఢిల్లీ, మే 17: ప్రణాళికా సంఘం "యోజన" అనే పేరుతో ఒక పత్రికను నిర్వహిస్తుంది. రెండవ పంచవర్ష ప్రణాళిక ఆశయాలను గ్రామస్థులకు, సహకారసంఘాలకు, సంస్థాయి నాయకులకు విస్పష్టంగా తెలియచేయటమే ఈపత్రిక లక్ష్యం.

మానుకోట తాలూకా కాంగ్రెసు

మహబూబాబాద్, మే 14: మానుకోట తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు పెరుమాళ్ళ సంకీపల్లి గ్రామంలో ఈ నెల 9-వ తేదీన సభ జరిగింది. శ్రీయుతులు నూకల రామచంద్రారెడ్డి, గండి మల్లి భాగ్యవరావు గారలు ప్రసంగించారు. బుర్రకథా కాలక్షేపంకూడా జరిగింది.

పాఠశాల వార్షికోత్సవం

మానుకోట కేంద్ర పాఠశాల వార్షికోత్సవం సందర్భంలో పాఠశాల రేడియో కేంద్రానికి ప్రారంభోత్సవం జరిగింది. ఈ రేడియో పెట్టెను కలపర్తపురం శ్రీ అబ్దుల్ ఖాదర్ పాఠశాలకు బహూకరించారు. వార్షికోత్సవ సభకు వరంగల్లుజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ హెచ్. రామయ్య అధ్యక్షత వహించారు. పాఠశాల ఉపాధ్యాయబృందం పంచవర్ష ప్రణాళిక బుర్రకథ కాలక్షేపం జరిపారు. శ్రీ పి. రామచంద్రరావు భరతనాట్యంచేశారు. పట్టకులకు రజతి పథకాలను బహూకరించారు. శ్రీ టి. కొమరయ్య సందేశ సమర్పణ చేశారు.

మారుటేరు పాఠశాలకు విరాళాలు అవసరం

మారుటేరు, మే 16: బాలికల హయర్ ఎలిమెంటరీ పాఠశాల స్వర్ణోత్సవం స్థానిక పరిపాలనాశాఖ మంత్రి డా॥ ఎ. బి. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. స్వాగతప్రసంగాన్ని పాఠశాల వార్షికనివేదికను ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎ. కె. సోమయాజులు చదివారు. శ్రీ వెలగల కొండారెడ్డి పద్యాలు చదివారు. సభికులు శ్రీజవ్వాది లక్ష్మయ్యనాయుడు ప్రారంభించారు. శ్రీ పెదుకువాడి నరసింహం పంతులు ప్రసంగించారు. వస్తుప్రదర్శనలకు జిల్లాబోర్డు ప్రత్యేకాధికారి ప్రారంభోత్సవం చేశారు. పాఠశాలల సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. శ్రీరాములు శ్రీ కె. సీతారామస్వామి కూడా ప్రసంగించారు.

పాఠశాల భవన నిర్మాణానికి విరాళాలివ్వమని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ మంత్రి ప్రసంగించారు. కుప్పస్వామి సంఘం సిఫార్సులలో కొన్నింటిని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

ఇప్పటికి 50 నీరా ఉత్పత్తి సహకారసంఘాలు ఏర్పాటైనవని, ఇంకా కొత్తసంఘాలను ఏర్పాటుచేస అలోచన లేదని ఇనుకపడిన జాతుల సంఘం వినతిపత్రానికి సమాధానంగా మంత్రి చెప్పారు. శ్రీ చల్లా సుబ్రహ్మణ్యశాస్త్రి పాటకచేరీ, నాటికల ప్రదర్శనం జరిగినవి. హోటేలలో గెలుపొందినవారికి బహుమతులను శ్రీ కె. శ్రీరాములు పంచిపెట్టారు. శ్రీ సోమయాజులు వందనసమర్పణ చేశారు.

కొరివిలో అభివృద్ధిపనులు

మహబూబాబాద్, మే 15: మహబూబాబాద్ జాతీయ విస్తరణ కేంద్రాన్ని కొరివి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి డాక్టర్ చెన్నారెడ్డి యీ నెల 18 వ తేదీన ప్రారంభించారు.

శ్రీయుతులు నూకల రామచంద్రారెడ్డి, జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హనుమగ్రీవాచారి, జిల్లా కలెక్టరు యీ సమావేశంలో మాట్లాడారు.

తరువాత కొరివిగ్రామ మధ్య మిడిల్ పాఠశాలకు మంత్రి భూమిపూజ చేశారు. తరువాత ఒక బార్బీలో కొంత మట్టిని రోడ్డుపై మంత్రి వేశారు. తక్కినవారు ఆయనను అనుసరించారు.

డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు ఆర్మీ ట్రేడ్ ఏజెన్సీస్, గులాబ్ చంద్ వీధి, విజయవాడ-1.

LATEST IN WATER PUMPS



ఈ రివల్యూషనరీ మేయర్సు ఎజెక్టో పంపుకు కదిలే భాగాలేవియు లేవు. దీనికి వాల్వులికేజ్ అవసరం లేదు. చాలా పొదుపుగా పనిచేయునది. హెచ్చు ఒత్తిడితో రొక్కువ నీరు పొందగలరు. కాబట్టి కొత్త మేయర్సు ఎజెక్టో పంపుమీద మీ పెట్టుబడి పెట్టండి. 'బి' బెల్టుతో నడుపవచ్చు లేదా సరాసరి కనెక్షనుతో నడుపవచ్చును.

MYERS EJECTO PUMPS

వాటర్ సప్లయి స్పెషలిస్టు, ప్రైవేట్ లి. 45, తంబుచెట్టి వీధి, మద్రాసు-1.

EVERGREEN WSE 54-10

నేడే విడుదల
సావిత్రి నటించిన మూడవన్ థియేటర్స్‌వారి



"కరణంగారి కూతురు"
తెలుగు కామెంటరీతో
కృష్ణమహల్ - గుంటూరు | మెజిస్టిక్ - కాకినాడ
మణి — నెల్లూరు
పూర్ణా రిలీజ్

"ధైర్యే సాహసే లక్ష్మీ"
అన్నారు పెద్దలు.
ఆత్మ విశ్వాసం లేనివాళ్లు
జీవితంలో ఏమీ సాధించలేరు
అమూల్యమైన ఈ సత్యంతో,
కడుపుబ్బ నవ్వించే హాస్యంతో
కావలసినంత ఆనందాన్ని
ఆరోగ్యాన్ని కలిగించే చిత్రం
"బాప-మరదలు"
నుంచి ప్రొడక్షన్సువారు
విశాలాంధ్ర ప్రజలకు
సమర్పిస్తున్నారు
మే 19 న విడుదల
జైహింద్ - విజయవాడ
పూర్ణా - విశాఖపట్నం
వెంకటేశ్వర - తెనాలి
రామకృష్ణ - శ్రీకాకుళం
బృందావన్ - మచిలీపట్నం

సావిత్రి, గణేశన్, జాలయ్య, దొరైరాజ్, చంద్రబాబు నటించినది
ఆచార్య త్రిలోక్-వ్యాఖ్యానరచన: మాధవపెద్ది సత్యం-ప్లేబాక్; కే. వి. ఎస్. శర్మ - వ్యాఖ్యానపరన.

డిస్ట్రిబ్యూటర్సు:
పూర్ణా పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్